# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :172 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 13-09-2025 | పేజీలు:4 వెల: 2.00


## మూడు రోజులుగా హెూటల్ గదిలోనే..

ఖాఠ్మండు:అంతర్గతపోరుతో అట్టుడుకుతున్న నేపాల్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు చిక్కుకుపోయారు. విహారయాత్ర నిమిత్తం రాయలసీమలోని కడప, కర్నూలు జిల్లాలకు చెందిన వ్యక్తులు కాఠ్మండూ వెళ్లారు. అయితే ప్రభుత్వంపై యువత తిరుగబడటంతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన గురివిరెడ్డి, ఆయన భార్య, బద్వేలుకు చెందిన ఇద్దరు, నంద్యాలకు చెందిన ఇద్దరు, కర్నూలుకు చెందిన 48 మంది అక్కడే ఉండిపోయారు. పశుపతి ఆలయానికి సమీపంలోని ఓ హెూటల్లో గత మూడు రోజులుగా బస చేస్తున్నారు. హెచ్‌ఆర్38ఏఏ4871 నంబర్ బస్సులో వారంతా నేపాల్ పర్యటనకు వెళ్లారు. అయితే అక్కడ అస్థిర పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం తమకు భద్రత కల్పించి, సరిహద్దు దాటించాలని కోరుతున్నారు. కాగా, నేపాల్‌లో తాత్కాలిక ప్రభుత్వ సారథి ఎంపికపై జెన్ జెడ్ నిరసనకారుల మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీల కర్కీ పేరును బుధవారం జరిగిన ఆన్‌లైన్ అభిప్రాయ సేకరణలో మెజారిటీ సభ్యులు ప్రతిపాదించినట్లు వార్తలు రాగా, ఆమె అభ్యర్థిత్వంపై ఏకాభిప్రాయం కుదరలేద ని మరో గ్రూపు

## రాష్ట్రంలో వర్షాలు.. అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



హైదరాబాద్,రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు దూకుడుగా కురుస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఎలాంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. హైదరాబాద్ నగరంలో వందలాది పాత ఇళ్లు ఇంకా వాడుకలో ఉన్నాయి. ఈ ఇళ్లు వర్షాల కారణంగా కూలిపోయే ప్రమాదం ఉండటంతో, అక్కడ నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే తాత్కాలిక ఆశ్రయం కల్పించేలా పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటితో మునిగిపోకుండా అధికారులు ముందుగానే చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. ప్రమాదం తలెత్తే అవకాశమున్న ప్రాంతాల ప్రజలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ నగరంలో వర్షాల ప్రభావాన్ని ఎదుర్కోవడానికి GHMC, హైడ్రా, అగ్నిమాపక, SDRF, ట్రాఫిక్, పోలీసు విభాగాలన్నీ పరస్పరం సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సీఎం ఆదేశించారు. ఏ ప్రాంతంలోనైనా సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రమాదకర ప్రాంతాలైన వాగులు, చెరువులు, కుంటలు, కాజ్‌వేలు, కల్వర్టుల వద్ద నీటి ప్రవాహం పెరిగే అవకాశముందని అధికారులు గుర్తించారు. దీనిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా నీటి పారుదల శాఖ ముందస్తు చర్యలు తీసుకోవాలని, గండిపడే చెరువులను అంచనా వేసి తక్షణం భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. వర్షాల సమయంలో అవసరం లేని ప్రయాణాలను నివారించాలంటూ సీఎం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా తక్కువ బలమైన ఇళ్లలో, వాగు, చెరువు, నదుల పక్కన నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ ఆదేశాలతో వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అధికారులు ఇప్పటికే చర్యలు ముమ్మరం చేశారు. ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం పిలుపునిస్తోంది.

## మళ్లీ నేను..నా పార్టీ గెలుస్తుందో లేదో...హామీ ఇవ్వలేను

హైదరాబాద్,వచ్చే ఎన్నికల్లో నేను గెలుస్తానో లేదో..నేను గెలిచినా నా పార్టీ గెలుస్తుందో లేదో..ఒకవేళ మా ప్రభుత్వం వచ్చినా ఈ స్కీమ్ ఇస్తుందో లేదో తెలియదని%ౌ%అందుకే ఇందిరమ్మ ఇళ్లపై కొత్త హామీలు ఇచ్చి మోసం చేయలేనంటూ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బోథ్‌లో లబ్ధిదారులకు పలు సంక్షేమ పథకాలకు సంబంధించిన చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నేను హామీలు ఇవ్వను.. ఎందుకంటే వచ్చేసారి మా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందో లేదో తెలియదు.. అందుకే నేను హామీలు ఇవ్వనన్నారు. నా నియోజకవర్గంలోనూ హామీలు ఇవ్వను.. ప్రజలకు ఏం పనులు కావాలో అవి చేస్తానన్నారు. అనవసరపు హామీలిచ్చి మోసం చేయబోనంటూ చెప్పే క్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన వ్యాఖ్యలను ఇప్పుడు సోషల్ మీడియాలో రాజకీయ ప్రత్యర్థులు ట్రోలింగ్ చేస్తున్నారు. జూపల్లి వ్యాఖ్యలు పొలిటికల్ సర్కిల్ లో వైరల్ గా మారాయి. ఇదే సమావేశంలో జూపల్లి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్దిదారుల నుంచి ఎవరైనా డబ్బులు అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, అలా ఎవరైనా డబ్బులు అడిగితే నేరుగా ఫోన్ చేయాలని నా నంబర్ ప్రజలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో రూ. 8 లక్షల కోట్ల అప్పు చేశారు. ఆర్థిక పరిస్థితి




బాగా లేకున్నా, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముందుకెళ్తోంది. ప్రజాపాలనలో ఆరు గ్యారంటీలకు పెద్దపీట వేసిందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పర్చడానికి ప్రభుత్వ, సంక్షేమ పథకాలు మాత్రమే సరిపోవు. సామాజిక రుగ్మతలను రూపుమాపినప్పుడే.. నవ సమాజం నిర్మితమవుతుంది. కార్పొరేట్ చదువులకు, కార్పొరేట్ వైద్యానికి, ఆడంబరాలకు పోయి చాలా మంది అప్పుల పాలవుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జూపల్లి సూచించారు.

## ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం..

న్యూఢిల్లీ, భారత 15వ ఉపరాష్ట్రపతి గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు . శుక్రవారం ఉదయం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన చేత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, పియూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రదాన్ సహా పలువురు కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీయే కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కూడా హాజరయ్యారు. ఇటీవలే జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాధాకృష్ణన్ గెలుపొందిన విషయం తెలిసిందే. మంగళవారం జరిగిన ఎన్నికలో ఆయనకు 452 ఓట్లు రాగా, విపక్షానికి చెందిన ఆయన ప్రత్యర్థి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు లభిం చాయి. 152 ఓట్ల తేడాతో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ విజయం సాధించారు. ఈ నేపథ్యంలో ఆయన నిన్న మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కుమహారాష్ట్ర గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్ఎస్ఎస్, జనసంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా,



2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార?ండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు. అభిమానులు ఆయనను తమిళనాడు మోదీగా పిలుస్తారు.

## ఎట్టకేలకు కనిపించారు.. రాజీనామా తర్వాత తొలిసారి బయటకొచ్చిన ధన్‌ఖడ్



న్యూఢిల్లీ, మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎట్టకేలకు దర్శనమిచ్చారు. ఉపరాష్ట్రపతి గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. రాజీనామా అనంతరం ఆయన బాహ్య ప్రపంచానికి కనిపించడం ఇదే తొలిసారి. ప్రొటోకాల్ ప్రకారం.. ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఆయన నిర్ణయం అందరినీ షాక్‌కు గురి చేసింది. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేశాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోయారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వచ్చారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలోలో ఉన్నారంటూ ప్రచారం కూడా జరిగింది. ధన్‌ఖడ్‌ను తాము చేరుకోలేకపోతున్నామని, ఆయన ఎక్కడ ఉన్నారంటూ ప్రశ్నించారు. ఆయన ఆరోగ్యంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రాజీనామా చేసినప్పటి నుంచి ధన్‌ఖడ్ గురించి ఎలాంటి సమాచారం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన భద్రతపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది..? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా..? అని ప్రశ్నించారు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ ఎంపీలు ప్రయత్నించినట్లు చెప్పారు. కానీ, ఆయన్ని చేరుకోలేకపోతున్నట్లు వెల్లడించారు. ఆయన ప్రస్తుత లొకేషన్ ఏంటి? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రమంలో జూలై 21 రాజీనామా తర్వాత అదృశ్యమైన ధన్‌ఖడ్.. ఇప్పుడు రాష్ట్రపతి భవన్‌లో జరిగిన అధికారిక కార్యక్రమానికి హాజరై తనపై వస్తున్న వార్తలకు చెక్ పెట్టారు.

## అమెరికాతో అత్యుత్తమ సంబంధాల్లో భారత్ ఒకటి..



వాషింగ్టన్:ప్రపంచంలో అమెరికా కలిగి ఉన్న అత్యుత్తమ సంబంధాల్లో భారతదేశం ఒకటి అని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అన్నారు. ఢిల్లీలో అమెరికా రాయబారిగా సెర్గియో గోర్ నియమితులయ్యారు. సెనేట్ ఫారిన్ రిలేషన్స్ కమిటీలో నిర్ధారణ విచారణ సందర్భంగా రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు. విచారణలో సెర్గియో గోర్‌ను రూబియో పరిచయం చేస్తూ ప్రపంచ భౌగోళిక రాజకీయాల్లో భారతదేశం ముఖమైందని తెలిపారు. ఇక సెర్గియో గోర్.. అధ్యక్షుడి విశ్వాసానికి తగిన విధంగా భారత్‌లో పని చేస్తారని చెప్పారు. ట్రంప్‌తో గోర్‌కు మంచి సన్నిహిత సంబంధం ఉందని పేర్కొన్నారు. అధ్యక్షుడికి చాలా దగ్గరగా.. ఓవల్ కార్యాలయంలో నమ్మకంగా పని చేశారని ప్రశంసించారు. గోర్ కంటే మంచిగా పని చేసేవారు ఎవరూ ఉండరని తెలిపారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఉక్రెయిన్-రష్యా యుద్ధం ఆపేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ చర్చలు ఫలించడం లేదు. ఇంతలోనే ఆయా దేశాలపై ట్రంప్ సుంకాలు ప్రకటించారు. ఇందులో భాగంగా భారత్‌పై తొలుత 25 శాతం సుంకం విధించారు. అంతలోనే మరో బాంబ్ పేల్చారు. రష్యాతో సంబంధాలు పెట్టుకున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో భారత్‌పై 50 శాతం సుంకం విధించినట్లైంది. ఈ పరిణామంతో రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. రష్యా దగ్గర భారత్ చమురు కొనుగోలు చేయడం కారణంగానే ఉక్రెయిన్‌తో మాస్కో శాంతి ఒప్పందానికి రావడం లేదని అమెరికా వాదిస్తోంది. అయితే ఎక్కడ తక్కువగా దొరికితే అక్కడే చమురు కొనుగోలు చేస్తామని భారత్ అంటోంది. ఇక అన్నదాతల కోసం ఎంత సుంకమైనా భరిస్తామని మోదీ ప్రకటించారు.

## సర్కార్ నడుపుతున్నారా?.. సర్కస్ నడుపుతున్నారా?: కేటీఆర్

హైదరాబాద్ : యాకూత్ పురాలోని డ్రైనేజీ మ్యాన్ హెూల్ లో చిన్నారి పడిపోయిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌స్పందించారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల నగరంలో నిన్న ఒక చిన్నారి తెరిచి ఉంచిన మ్యాన్‌హెూల్‌లో పడిపోయి..అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడిన ఘటనపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాష్ట్రంలో సర్కార్ నడుపుతున్నారా?.. సర్కస్ నడుపుతున్నారా? అని ఎక్స్ వేదికగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చేసిన తప్పును దిద్దుకోవాల్సిన మున్సిపల్ శాఖలోని మూడు విభాగాలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయని విమర్శించారు. తప్పు హైడ్రాది అని జీహెచ్ఎంసీ ప్రకటిస్తే..తప్పు మాది కాదు జలమండలిది అని హైడ్రా చేతులు దులుపుకుందన్నారు. ఆ వెంటనే అసలు మాకేం సంబంధం లేదని జలమండలి చేతులెత్తేసిందని ఆరోపించారు. మున్సిపల్ శాఖను కేవలం కాసుల వేటకు వాడుకోవడంలో రేవంత్ బిజీగా ఉంటే, ఆయన శాఖలోని విభాగాలేమో సమన్వయలేమితో నగరవాసులకు ప్రత్యక్ష నరకం చూపిస్తున్నాయంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. .యాకూత్ పురాలో ఓ చిన్నారి స్కూల్‌కు వెళ్తూ మూత తెరిచి ఉన్న డ్రైనేజీ మ్యాన్ హెూల్‌లోపడిపోయిన ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత హైడ్రాదేనని స్పష్టం చేశారు. ఈ ఘటనకు మాన్ సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇంచార్జి నిర్లక్ష్యం



కారణమనిబాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ తెలిపారు. డ్రైనేజీల మ్యాన్ హెూల్ మూతలు మూసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యాకుత్‌పురాలో డ్రైనేజీ మూతను తెరిచి ఉంచడంతో ఒక చిన్నారి స్కూల్‌కు వెళ్తూ డ్రైనేజీలో పడిపోయింది. అయితే.. ఆ పాప తల్లి, స్థానికులు వెంటనే గమనించి మ్యాన్ హెూల్?లో పడిన ఆ పాపను రక్షించడంతో ప్రమాదం తప్పింది. మ్యాన్ హెూల్?ను తెరిచి ఉంచిన ఘటనపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.

## కుల ధ్రువీకరణ పత్రాల జారీకి కొత్త విధానం

హైదరాబాద్,రాష్ట్రంలో కుల ధ్రువీకరణ పత్రాలను పొందడంలో ఎదురయ్యే ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ఈ సర్టిఫికెట్లు పొందడానికి దరఖాస్తు చేసి, ఎమ్మార్వో ఆమోదం కోసం వేచి చూడాల్సి వచ్చేది. ఎమ్మార్వో అందుబాటులో లేకపోతే లేదా ఇతర పరిపాలన సమస్యల వల్ల ఈ ధ్రువీకరణ పత్రం కోసం వారం నుంచి రెండు వారాల వరకు సమయం పట్టేది. ఈ జాప్యాన్ని తొలగించి ప్రజలకు తక్షణ సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రారంభించింది. ఇకపై బీసీ, ఎస్టీ, ఎస్సీ వర్గాలకు చెందిన పౌరులు నేరుగా తమ సమీపంలోని మీ సేవ కేంద్రాల నుంచే కుల ధ్రువీకరణ పత్రాలను పొందగలరు. ఈ కొత్త విధానం గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చినట్టు అధికారులు తెలిపారు.

### కొత్త విధానం రూపకల్పన

ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సూచనల మేరకు మీ సేవ విభాగం, సీసీఎల్ఏ, బీసీ సంక్షేమ, ఎస్సీ సంక్షేమ, జిల్లా పరిపాలనాధికారులు, తహసీల్దార్లు కలిసి పలు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ చర్చల అనంతరం కొత్త పద్ధతికి రూపం ఇవ్వబడింది. అధికారులు తెలిపిన ప్రకారం, గత 15 రోజులలోనే 17,571 మంది పౌరులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని వెల్లడించారు.

### ఎలా పొందాలి?




మీ దగ్గర పాత కుల ధ్రువీకరణ పత్రం నెంబర్ ఉంటే, ఆ నెంబర్‌ను మీ సేవ కేంద్రంలో చెప్పగానే కొత్త ప్రింటవుట్‌ను వెంటనే పొందవచ్చు.

ఒకవేళ ఆ నెంబర్ గుర్తు లేకపోతే, మీ జిల్లా, మండలం, గ్రామం, ఉపకులం, పేరు ఆధారంగా సిబ్బంది రికార్డుల్లో శోధించి ధ్రువీకరణ పత్రాన్ని ఇస్తారు.

మరిన్ని వివరాల కోసం అధికారిక మీ సేవ వెబ్‌సైట్ లేదా సమీపంలోని మీ సేవ కేంద్రంను సంప్రదించవచ్చు. ఈ కొత్త విధానం వల్ల పౌరులు ఇక జాప్యం లేకుండా తక్షణమే తమ కుల ధ్రువీకరణ పత్రాలను పొందగలుగుతున్నారు.

## జంటజలాశయాలకు మరోమారు వరద



హైదరాబాద్,సెప్టెంబర్12: తెలంగాణతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలకు మరోమారు భారీగా వరద నీరు చేరుకుంది. అలాగే మూసీకి కూడా భారీగా వరద నీరు చేరుకోవడంతో మూసీ పరివాహక ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు జీహెచ్ఎంసీ అధికారులు. జంట జలాశయాల గేట్లు- ఎత్తడంతో ఉగ్రరూపం దాల్చింది మూసీ. జియాగూడ, పురానాపూల్, చాదర్ ఘాట్, మూసారాంబాగ్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తోంది మూసీ. ఈ క్రమంలో జియాగూడ, పురానాపుల్ వద్ద ఆలయాలు, ధోబీ ఘాట్లు- నీట మునిగాయి. భారీగా వరద నీరు చేరడంతో జియాగూడ 100 ఫీట్ రోడ్డు మార్గం మూసివేశారు. అలాగే, హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలకు భారీగా వరద నీరు చేరుకుంది. భారీగా వరద ప్రవాహంతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ఎనిమిది గేట్లు- ఎత్తివేశారు. జంట జలాశయాల నుంచి 8,000 క్యూసెక్కుల వరద నీరు విడుదల చేశారు. హిమాయత్ సాగర్ నాలుగు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి.. 5, 215 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు. అలాగే ఉస్మాన్ సాగర్ నాలుగు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి.. 2800 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు అధికారులు. హిమాయత్ సాగర్ ఇన్ ఫ్లో 5500 క్యూసెక్కులకు చేరింది. ఉస్మాన్ సాగర్ ఇన్ ఫ్లో 2300 క్యూసెక్కులకు చేరింది.

## సంపాదకీయం

**శనివారం 13-09-2025**

### లొట్టపీసు కేసులపై ముందుకెళ్లేదెలా ?

రాజకీయ అవినీతిపై ఎవరు చర్యలు తీసుకోవాలి...ఎక్కడ దీనికి అంతం పలకాలి. దేశంలో అవినీతి రాజ్యేలుతోంది. పక్కదేశాల్లో ప్రజల తిరుగుబాటు చూశాక పాలకులు కళ్ల తెరవాలి. మనకేం కాదులే అనుకుంటే కుదరదు. ప్రజాగ్రహం కట్టలు తెంచుకునే వరకు చూడకుండా జాగ్రత్త పడాలి. అధికారంలోకి రాగానే అక్రమంగా సంపాదించడం, అధికారం పోగానే లొట్టపీసు కేసులంటూ ఎగతాళి చేయడం అలవాటుగా మారింది. ఏపిలో జగన్, తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అవినీతి కట్టలు తెంచుకుంది. ఇలాంటి అవినీతి కేసులను త్వరగా విచారణ చేయడం ఇప్పుడున్న కోర్టుల పరిధి చాలదు. ఇలాంటి కేసుల్లో సకాలంలో విచారించి శిక్షలు పడేలా చేయాలి. కాళేశ్వరంలో రెండేళ్లుగా విచారణ సాగించి ఇప్పుడు సిబిఐకి అప్పగించారు. అలాగే ఈ ఫార్ములా కేసులో ఎసిబి ఇప్పుడు నివేదిక ఇచ్చింది. ఇవన్నీ చూస్తుంటే సత్వరంగా విచారణ చేసి శిక్షలు పడే దాఖలాలు కనిపించడం లేదు. తప్పు చేసి, అక్రమంగా డబ్బులు సంపాదించిన రాజకీయ నేతల్లో అందుకే ధీమా కనిపిస్తోంది. తమపైన అవినీతి కాలంలో విచారణలు జరిగి శిక్షలు పడవన్న ధీమాలో ఉన్నారు. అందుకే పరస్పర విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. లొట్టపీసు కేసు అంటూ ఎగతాళి చేస్తున్నారు. ఈ ఫార్ములాలో అడ్డంగా దొరికిన కెటిఆర్ వ్యాఖ్యలుచూస్తే ఎవరికైనా ఒళ్లు మండుతుంది. క్విడ్‌ప్రోకో జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా...లొట్టపీసు కేసంటూ ముందునుంచి ఎదురుదాడి చేస్తున్నారు. ప్రజలు కూడా పెద్దగా రాజకీయనేతల అవినీతిపై చర్చించడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో గత పాలకుల అవినీతి తారాస్థాయికి చేరింది. అలాగే రాష్ట్రాలను అప్పుల్లో ముంచారు. తాజాగా ఆర్థిక సంఘం ముందు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్పుల గురించి ప్రస్తావించింది. కెసిఆర్, జగన్ పాలనలో అవినీతితో పాటు రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకు పోయాయి. విభజన కారణంగా ఈ రెండు కుటుంబాలు బాగా సంపాదించుకున్నాయని అక్కడ చంద్రబాబు..ఇక్కడ రేవంత్ రెడ్డిలు పదేపదే ఆరోపిస్తున్నారు. అవినీతి కారణంగా విభజిత రాష్ట్రాల్లో అభివృద్ధి పక్కకు పోయింది. అభివృద్ధి పేరుతో అప్పులు మిగిలాయి. అప్పులను రీ స్ట్రక్చర్ చేయాలని కేంద్రం ముందు దేబురిస్తున్నారు. విభజన కారణంగా ప్రజలకు మిగిలింది అప్పులే. ఇలా నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అప్పులు చేసి, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రాలు చేసే అప్పులపై లేదా కేంద్రం చేసే అప్పలపై ఎక్కడా చెక్ లేకుండా పోయింది. అలాగే రాజకీయ నేతల అవినీతిపైనా కోర్టుల్లో కేసులు తేలడం లేదు. దీనిని నివారించి,రాజకీయాల్లో పారదర్శకతను, జవాబుదారీ తనాన్ని తీసుకుని రావాలని లోక్‌పాల్ అవసరం ఉందని గతంలోనే సామాజికవేత్త అన్నా హజారే పోరాటం చేసినా లాభం లేకుండా పోయింది. అన్నా ఉద్యమాన్ని హైజాక్ చేసి, ఆప్ పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఇప్పుడు అవినీతి కేసులో ఇరుక్కుని జైలుజీవితం గడిపారు. అధికారం పోగొట్టుకున్నారు. కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నించిన కేజ్రీవాల్ ఇప్పుడు కాంగ్రెస్‌తో అంటకాగుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు జగన్, కెసిఆర్ అవినీతి అక్రమాలపై ఎవరు చర్యలు తీసుకోవాలి..ఎవరు కేసులు పెట్టాలన్నదే ప్రశ్న. గతంలో పదేపదే కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడిన ప్రధాని మోడీ,అమిత్ షాలు ఇప్పుడు చప్పుడు చేయడం లేదు. బిజెపి నేతలు కూడా మిన్నకున్నారు. ఇప్పుడు అన్నాహజారే లాగా ఎవరో ఒకరు ముందుకు రావాల్సి ఉంది. అవినీతిపై ఉద్యమించాల్సి ఉంది. నేపాల్ హింసాత్మక ఘటనలు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. అదో చిన్నదేశమని ఊరుకోడానికి లేదు. ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకోకుండా పాలకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి. అప్పులతో ప్రజలను మోసం చేస్తూ, ఉచిత పథకాల తో ఊరేగడం సరికాదు. ఎందుకంటే రాజకీయ నేతలు అధికారం కోసం ఉచిత తాయిలాలు ప్రకటించి అమలు చేయడంతో రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల సమస్యే కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రతి రాష్ట్రంలోనూ ఇదే కనిపిస్తోంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించి చాల్సిందే. గతంలో కొన్ని కేసుల్లో ఉన్న జగన్ జైలుకు వెళ్లి వచ్చాక..బెయిల్‌పై ఉండి సిఎంగా అధికారంలోకి వచ్చారు. నిజానికి మనదేశంలో చట్టాల సక్రమంగా లేకపోవడం వల్లనే రాజకీ నేరాలకు సకాలంలో శిక్షలు పడడం లేదు. రాజకీయ నాయకులు తాము చేసే అక్రమాలపై సులువుగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసునే తీసుకుంటే ఎన్నో ఏళ్లుగా ఇది నానుతోంది. నిజానికి కాలపరిమితి విధించి తీర్పులు వెలువరించేలా మన శిక్షాస్మృతిని మార్చుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి సిఎం పోస్టుకు తగునా అన్నది కూడా చూడాలి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతం, కాళేశ్వరం అవినీతి, విద్యుత్ పేరుతో లెక్కకు అందని అప్పులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు ఊడ్చేశారు. చేపలు, గొర్రెల పంపకంతో కోట్లు మింగారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పి తెలంగాణలో అధికారం లోకి వచ్చిన మహానుభావులు ఇప్పుడు ఈ అవినీతిపై మాట్లాడం లేదు. కేంద్రంలో పదవులు పొందిన ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడడం లేదు. ఇలా నేరాలు చేసే వారంతా మన పాలకులు అవుతూ పోతుంటే ప్రజాస్వామ్యంలో నేర సామ్రాజ్యం రాజ్యమేలుతుంది. దీనికితోడు ఏపిలో అరాచకం, అక్రమాలు రాజ్యమేలాయి. కక్షపూరిత రాజకీయాలు రాజ్యమేలుతున్న కాలమిది. హుందా రాజకీయాలను పక్కన పెట్టారు. రాజకీయ నేతలు అవినీతికి పాల్పడితే తాటతీయాల్సిందే. జగన్ పాలనలో జరిగిన ఇసుక, మైనింగ్ మాఫియాలపైనా చర్యలు తీసుకోవాలి. ఏపి కావచ్చు..తెలంగాణ కావచ్చు... అవినీతి కేసుల్లో ఎవరు ఉన్నా నిగ్గు తేల్చాల్సిందే. ఇలాంటి సదర్భాల్లో కేంద్రంలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. పాలకులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విచారణ జరపాల్సిందే. లోక్‌పాల్ బిల్లు తెస్తే తప్ప రాజకీయ నాయకుల ఆటలు కట్టించలేం. రాజకీయ అవినీతిపై ప్రత్యేక కోర్టులు ఉండాలి. రాజకీయ అవినీతిని అరికడితే తప్ప మనదేశం దరిద్రం తీరదు. చంద్రబాబు కావచ్చు.. జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అవినీతి ఎవరిదైనా సత్వర విచారణ చేయించి బొక్కలో తోయాల్సిందే. పాలకులన్న వారు నిజాయితీగా ఉండేలా మన చట్టాలు ఉండాలి. అక్రమ సంపాదనపై నిఘా కన్ను వేయాలి. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలని అన్నా హజారే డిమాండ్‌ను ప్రధాని మోడీ పక్కన పెట్టారు. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడంతో పాటు రాజకీయ నేతల అవినీతి కేసులపై త్వరగా విచారణ జరిపి, తీర్పులు వచ్చేలా ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసుకోవాలి. ఏడాదిలోగా ఎలాంటి కేసుకైనా విచారణ ముగించి తీర్పు వచ్చేలా వ్యవస్థ ను బలోపేతం చేయాలి. కఠిన శిక్షలు అమలు చేయాలి. చైనాలోలాగా కఠిన శిక్షలు వేస్తూ పోతే తప్ప రాకీయ అవినీతికి చరమగీతం పాడలేం. కవిత లిక్కర్ స్కామ్ తీసుకుంటే ఇడి,సిబిఐ అధికారులు కేసు నిగ్గు తేల్చలేదు. రాజకీయ పార్టీల నేతలంతా ఒకే తాను ముక్కలు కావడంతో లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడం లేదు. అది వస్తే తప్ప రాజకీయ అవినీతికి కళ్లెం పడదు.

# ఎదురుదాడి రాజకీయాల్లో ఆరితేరిన ఘనులు !



హైదరాబాద్,రెండు తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటుకెసిఆర్ కుటుంబం దోచుకుంది. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి వచ్చింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్ కొందరు బాగు పడ్డారు.కానీ రెండు రెండు రాష్ట్రాలు దివాళా తీసాయి. వీరు గతంలో ఎలా పాలించారో ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యింది. అప్పులు చేసి, రాజభోగం అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీయించారు. భూములను ఆక్రమించి, వరదలకు కారణమయ్యారు. బలవంతంగా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలను దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసే వారు లేరు. మళ్లీ అధికారం తమదే అని ఎదురుచూస్తు న్నారు. ఓ మూడేళ్లు ఓపిక పడితే మళ్లీ మనదే సామ్రాజ్యం అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినతి బయటపడకుండా ఇప్పుడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమిటి..అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్ పాలనలు ఒకే తరహాలు నియంతల్లాగా సాగాయి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రాలేదు. ఇప్పటికీ ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రావడం లేదు. మరో మూడేళ్లు ఆగితే ..ప్రజలే మళ్లీ దిక్కులేక ఓట్లేస్తారన్న ధీమాలో ఉన్నారు. అందుకు ఇప్పుడున్న ప్రభుత్వాలపై బురదజల్లే పని ఉధృతంగా సాగించాలన్న ధోరణిని కొనసాగిస్తున్నారు. అందుకే ఇప్పుడు బురద రాజకీయాల్లో అటు వైకాపా, ఇక్కడ బిఆర్‌ఎస్ ఆరితేరింది. బురదలో ప్రజలను ఆదుకోవాలన్న సోయి లేకుండా చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు కాక మరోటి కాదు. తమకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవరికీ లేదన్న భావనలో అటు జగన్, ఇటు కెసిఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యతని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా ఇప్పుడు మళ్లీ కెసిఆర్ రావాలని, జగన్ కావాలని గగ్గోలు పెడుతున్నారని బాకా పత్రికల్లో రాసుకుంటున్నారు. ఇలా వారికి వారే నమ్ముతున్న ఈ ఇద్దరు నేతలు ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతున్నట్టుగానూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు గానూ ప్రచారం చేసుకున్నారు. బాకా పత్రికలు ఆహో ఓహో అన్నట్లు రాస్తూ వచ్చాయి. అలాంటి రాష్ట్రాల్లో ఇప్పుడు అంతా అధ్వాన్నంగా అయినట్టుగా కనిపిస్తోందని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. వారి మీడియా ప్రచారం చేసే కథనాలను అనుచరగణం ప్రచారంలో ముందుకు తీసుకుని పోతోంది. సోషల్ మీడియాలో హద్దూపద్దూ లేకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయాలు ఇవే. తెలంగాణలో ఇద్దరు కెసిఆర్ కుటుంబ సభ్యులు రోజూ డజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని చెప్పరు. మూసీ ప్రక్షాళన తప్పంటారు. ఎరువులు కేంద్రం పంపకుండా ఉంటే అదీ ఇక్కడి ప్రభుత్వాల తప్పంటారు. ఇలాంటి సుద్దపూసలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నారు. ఇక ఎపిలో కూడా సిఎం చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రజల్లో తిరుగుతున్నాడని జగన్ భావిస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ నమ్ముతున్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా అలాగే అంటున్నారు. కెసిఆర్ తరపున కెటిఆర్, హరీష్ రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించుకోవాల్సి వస్తోంది. అడపాదడపా ఆయన అనుంగు సహచరులు సజ్జల, అంబటి, పేర్ని నానివంటి వారు గళమెత్తున్నారు. గత తమ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు కొనే తెలుసు. ఎన్ని జరిగాయో ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో అత్యపరిశీలన చేసుకోవాల్సిన వైకాపా, బిఆర్‌ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటున్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన ప్రచారం నిజమని మళ్లీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని మునిగిపోయి ఉంటే బాగుండన్న భావనలో ఉన్నారు. నిత్యం తాము చెప్పే అబద్దాలను కొందరైనా నమ్మకపోతారా అన్నది ఈ రెండు పార్టీల నేతల భావనగా ఉంది. అందుకే రెండు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా వీరి పాలన ఒకే తరహాలో అంటే నిరంకుశం గా సాగింది. తాము దివి నుంచి దిగివచ్చిన నేతలుగా ప్రచారం చేసుకున్న తెలుగు వల్లభులు ఇప్పుడు అదే కోమాలో ఉంటున్నారు. గతంలో అలా నమ్మడం వల్లనే ప్రజలు ఆ ఇద్దరు నేతలకు అధికారం కట్టబెట్టారు. అందుకే ఇప్పుడు కూడా అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మించవచ్చని చూస్తున్నారు. అందుకే అబద్దాలకు పదును పెడుతున్నారు. రోజూ అబద్దాల ప్రచారంలో పోటీ పడుతున్నారు. తెలంగాణలో అయితే గత పాపాలపై ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పడం లేదు. కాళేశ్వరంపై సమాధానం లేదు. ఈ కార్ రేసింగ్ పైనా నోరెత్తరు. లొట్టపీసు కేసంటారు. రేవంత్ పాలన అధ్వాన్నమని ప్రచారం చేస్తే కొందరైనా నమ్ముతారని, తమ పార్టీ వారు నమ్మి జారుకోకుండా ఉంటారని బిఆర్‌ఎస్ నేతల ఆరాటం. అందుకే ఈ బరితెగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, చెరువుల ఆక్రమణలు, బలవంతంగా భూములు లాక్కోవడం, అప్పులు చేయడం వంటి వాటిపై బిఆర్‌ఎస్ నేతలు మాట్లాడడం లేదు. పార్టీ ఫిరాయింపులపైనా సుద్దులు మాట్లాడుతున్నారు. తెలంగాణకు తామే పేటెంట్ అన్నట్లుగా వారిద్దరి వ్యవహార శైలి ఉంది. ప్రజలు మంచీచెడు తెలుసుకోవాలి. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను కూడా సమర్థించరాదు. వారు తప్పుచేస్తే నిలదీయాలి. చంద్రబాబు తప్పు చేసినా నిలదీయాలి. పాలకులను ఎప్పటికప్పుడు నిలదీయగలిగితనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది.

# సమర్థతకు 'టెట్' గేటురాయి..



హైదరాబాద్,నాణ్యమైన విద్య అనేది ఉపాధ్యాయుని సమర్థతపై ఆధారపడి ఉంటుంది.ఇతర వృత్తులతో పోలిస్తే ఉపాధ్యాయ వృత్తి విభిన్నమైంది. మంచి నైపుణ్యాలున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో విపరీతంగా డిమాండ్ ఉంది. వృత్తికి సంబంధించిన నైపుణ్యాలు నేర్చుకున్నప్పుడే ఈ అవకాశాలను అందిపుచ్చుకోగలరు. ముఖ్యంగా తరగతి బోధన, కృత్యాల నిర్వహణ, పిల్లల మనస్తత్వం, పాఠశాల నిర్వహణ, ప్రణాళిక, నాయకత్వ లక్షణాలు తదితరాంశాలపై అవగాహన ఉండాలి. ఇవన్నీ బిఎడ్, డిఎడ్ వంటి ఉపాధ్యాయ వృత్తి కోర్సులో నేర్పిస్తారు. ఈ కోర్సులను అందించడానికి దేశవ్యాప్తంగా అనేక కళాశాలలు ప్రభుత్వ, ప్రైవేటు ఆధ్వర్యంలో వెలిశాయి. ప్రతియేటా లక్షలాదిమంది అభ్యర్థులు ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్ పొందుతున్నారు. కానీ మెజారిటీ అభ్యర్థులలో నైపుణ్యాలు కొరవడుతున్నయని విద్యావేత్తలు చెబుతున్నారు. దీనికి ప్రధాన కారణం ఉపాధ్యాయ విద్యలో సంస్థాగత లోపాలే.నైపుణ్యం లేని ఉపాధ్యాయుల నియామకం వలన పాఠశాల విద్యలో నాణ్యత లోపిస్తుంది. కావున నాణ్యమైన విద్యనందించడానికి బోధన ప్రమాణాలను మెరుగుపరచాలని విద్యాహక్కు చట్టం- 2009 సిఫార్సు చేసింది. ఈ చట్టం సిఫార్సు మేరకు జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి ( ఎన్‌సిటిఇ) మార్గదర్శకాలను రూపొందించి రాష్ట్రాలకు పంపించింది.

ఇందులో భాగంగానే ఒకటి నుంచి 8వ తరగతి బోధించే ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేశారు. ప్రస్తుతం 2011నుంచి అన్ని రాష్ట్రాల్లో ఈ పరీక్షను నిర్వహిస్తున్నాయి.గతంలో ఒకసారి టెట్ పాస్ అయితే కాలవ్యవధి ఏడు సంవత్సరాలుగా ఉండేది. ఇప్పుడు ఏడు సంవత్సరాల నుంచి జీవిత కాలం అర్హతగా మార్చారు. ఇటీవల 2010 నుంచి ఉపాధ్యాయ వృత్తిలో నియామకమైన వారందరూ ఉద్యోగంలో కొనసాగేందుకు, పదోన్నతి పొందేందుకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) తప్పనిసరి ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2010 కంటే ముందున్న ఉపాధ్యాయులు అదే కేడర్‌లో ఉండాలనుకుంటే మాత్రం టెట్ ఉత్తీర్ణత అవసరం లేదు.పదవీ విరమణకు ముందు ఐదేళ్లకుపైగా సర్వీసు మిగిలి ఉన్న టీచర్లు సర్వీసులో కొనసాగాలంటే తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణత కావాలని ఆదేశించింది. టెట్ అర్హత సాధించలేకపోయిన ఉపాధ్యాయులు పదవీ విరమణ ప్రయోజనాలతో రాజీనామా చేయాలని లేదా రిటైర్‌మెంట్ తీసుకోవాలని తెలిపింది. అయితే పదవీ విరమణకు ముందు ఐదేళ్ల లోపు సర్వీసు ఉన్న వారు మాత్రం టెట్ లేకుండానే సర్వీసులో కొనసాగడానికి ధర్మాసనం అనుమతి ఇచ్చింది. వాస్తవంగా 2010లో ఎన్‌సీటీఈ ఒకటి నుంచి 8వ తరగతి బోధించే ఉపాధ్యాయులకు టెట్ పాసవడం తప్పనిసరి చేసింది. ఈ క్రమంలో టీచర్లుగా నియమితులైనవారు కూడా ఐదేళ్ల లోపు టెట్‌లో ఉత్తీర్ణులు కావాలని సమయం ఇచ్చింది. తర్వాత ఈ గడువును మరో నాలుగేళ్లకు పొడిగించింది. కాగా, ఎన్‌సిటిఇ నోటిఫికేషన్‌ని సవాలు చేస్తూ కొందరు మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. 2011 జులై 29 లోపల టీచర్లుగా నియమితులైన అభ్యర్థులు సర్వీసులో కొనసాగడానికి టెట్ అవసరం లేదని మద్రాసు హైకోర్టు 2025 జూన్‌లో తీర్పు ఇచ్చింది. అయితే పదోన్నతి కోసం టెట్ ఉత్తీర్ణత తప్పనిసరని స్పష్టం చేసింది. కానీ ఇటీవల సుప్రీం కోర్టు ఉపాధ్యాయుల పదోన్నతులకు కూడా టెట్ తప్పనిసరని స్పష్టం చేయడంతోపాటు టెట్ పదోన్నతులు పొందినవారు రెండేండ్లలోపు ఉత్తీర్ణత కావాలని తీర్పునిచ్చింది.ఈ గడువులోపు టెట్ అర్హత సాధించకపోతే ఉద్యోగాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. సుప్రీం కోర్టు తీర్పు దేశమంతటా వర్తిస్తుంది. పాఠశాలల్లో విద్యార్హతలు గల టీచర్ల ఆవశ్యకతను గుర్తించి విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడానికి టెట్ అవసరమని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. జాతీయ విద్యా విధానం (ఎన్‌ఇపి) 2020 ప్రకారం ఉపాధ్యాయుల నైపుణ్యాలను మెరుగుపరచడానికి నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి, నైపుణ్య ఆధారిత విద్యపై దృష్టి సారించాలని సిఫార్సు చేసింది. కావున ఉపాధ్యాయుల సామర్థ్యాలను మరింతగా మెరుగుపరచాల్సిన అవసరం ఉందని విద్యావేత్తల అభిప్రాయం. ఈక్రమంలో ఉపాధ్యాయ నియామకంలో టెట్ అనేది కనీస అర్హత పరీక్ష. నైపుణ్యాలను కలిగి ఉన్నారని నిర్ధారిస్తుంది. టెట్‌ను కొన్ని రాష్ట్రాలు ఉపాధ్యాయుల నియామకానికి వాడుతున్నాయి. కొన్ని రాష్ట్రాలు నియామకంలో వెయిటేజీ ఇవ్వగా, మరికొన్ని రాష్ట్రాలు అర్హత పరీక్షగానే పరిగణిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలలో ఉపాధ్యాయ నియామక పరీక్ష (డిఎస్‌సి)లో టెట్‌కు 20% వెయిటేజ్ ఇస్తున్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2012 నుంచి నియామకమైన ఉపాధ్యాయులంతా టెట్ అర్హత గలవారే. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణలో ఇప్పుడు దాదాపు 30 వేల మంది ఉపాధ్యాయులు ఉత్తీర్ణులు కావలసి ఉంది. తమిళనాడులో ఇప్పటికీ కేవలం 4.5 శాతమే ఉపాధ్యాయులు టెట్ క్వాలిఫై అయ్యారు. దీన్ని బట్టి చూస్తే దేశవ్యాప్తంగా టీచర్ల సంఖ్య కోటి దాటగా, టెట్‌పాస్ కావాల్సిన వారు లక్షల్లో ఉండవచ్చనీ అంచనా. వాస్తవంగా 2010 ఎన్‌సిటిఇ నిబంధనలను విద్యాశాఖ వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులకు చెప్పకపోవడం వల్ల చాలామంది టెట్ రాయలేదు. ఇప్పుడు సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో టెట్ వారి వృత్తికి, ప్రమోషన్‌కు ఇబ్బందిగా మారింది. కావున సర్వీస్ టీచర్లకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలి. ఇంకా పాఠశాల విద్యాశాఖ టెట్ పై విధి విధానాలను రూపొందించాలి. మరోవైపు బయాలజీ, తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితులకు నిర్వహించే టెట్ పరీక్షల్లో సాంఘిక శాస్త్రం, గణితానికి సంబంధించిన ప్రశ్నలను కూడా అడుగుతున్నారు. దీంతో అభ్యర్థులకు అర్హత సాధించడం గగనమవుతోంది. కావున ఆయా సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలకు అధిక వెయిటేజ్ ఇవ్వాలి. టెట్ తప్పనిసరిగా ప్రతియేటా రెండుసార్లు జరపాలని ఎన్‌సిటిఇ పేర్కొన్నది.కానీ చాలా రాష్ట్రాలు నిర్వహించడం లేదు. దీనిపై ఉపాధ్యాయ సంఘాల సైతం మండిపడుతున్నాయి. 20 సంవత్సరాల పైన సీనియర్ ఉన్న ఉపాధ్యాయులు ప్రమోషన్‌కు టెట్ మినహాయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పుడు ప్రైవేటు స్కూళ్ల టీచర్లకు కూడా టెట్ అర్హత తప్పనిసరి. కావున ప్రతి ఏటా రెండుసార్లు టెట్ నిర్వహిస్తే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మేలు జరుగుతుంది. నాణ్యమైన విద్య అందించాలంటే ఉపాధ్యాయ విద్యను ఆధునీకరించాలి. ఆధునిక అవసరాలకు అనుగుణంగా కరికులం చేర్చాలి. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి దూరం చేయాలి. ఎప్పటికప్పుడు వృత్యంతర శిక్షణ ఇవ్వాలి. ఉపాధ్యాయులకు బోధనలో సాంకేతికను జోడించే విధంగా శిక్షణ అందించాలి. అప్పుడే నాణ్యమైన విద్య అందించగలం.

# కన్నడరాని ఆటోవాలాలకు కష్టాలు

బెంగలూరు,ఇటీవల తెలంగాణలో మార్వాడీ గో బ్యాక్ అన్న నినాదాలు వినిపించాయి. బంద్‌లు జరిగాయి. తమ కిరాణా వ్యాపారాలకు వారు అడ్డు వస్తున్నారన్నకారణంగా స్థానిక వ్యాపారులు వ్యతిరేకతను చాటారు. అయితే పరిస్థితి సద్దుమణిగింది. కర్ణాటక ప్రజలకు తమ భాషతో పాటు- తమ సంస్కృతిపై ఉన్న ఎనలేని అభిమానం గురించి మనకు తెలిసిందే. దీనికి తోడు చాలా కాలం నుంచి స్థానిక ప్రజలకు ఉపాధి అనే మరో అంశం కూడా వారి మదిలో అలాగే నాటుకుపోయింది. పెద్ద ఉద్యోగం అయినా లేక చిన్న రోజువారీ పని అయినా తమ నేలపై తమ వారికే దక్కాలనే ఆలోచన చాలా మంది కన్నడిగుల్లో ఉంది. ఈ క్రమంలోనే తాజాగా బెంగళూరులో కొత్త నినాదం ఊపిరి పోసుకుంది. కన్నడ మాట్లాడని ఆటోవాలాలు అంటే వేరే ప్రాంతం నుంచి వచ్చి ఉపాధి పొందుతున్న వారిని టార్గెట్ చేస్తూ ఆటోల వెనుక స్కిక్కర్లు వెలియటంపై దుమారం కొనసాగుతోంది. అనధికారికంగా ఆటోలు నడుపుతున్న హిందీవాలాస్ గో బ్యాక్ అంటూ అందులో ఉంది. పర్మిట్లు-, పోలీస్ వెరిఫికేషన్, డిస్ ప్లే, బ్యాడ్జి, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు కూడా ఆటోలు నడుపుతున్నారంటూ అందులో ఉంది. బెంగళూరులోని కేఆర్ పురమ్, మహదేవ్‌పురా ప్రాంతాల్లో దాదాపు ఇలాంటి ఆటోల సంఖ్య 10 వేలకు పైనే ఉన్నాయని స్టిక్కర్లో ఉంది. సోషల్ మీడియాలో ఇది తెగ వైరల్ అవుతుండటంతో చాలా మంది తమ అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు. ఇలాంటి స్టిక్కర్లు చూడటం బాధగా ఉందని, మరీ ఇంత విద్వేషం పరికిరాదంటూ నమ్మబెంగళూరు అనే అకౌంట్లో పోస్టుపై క్యాప్షన్ పెట్టబడింది. కొందరు యూజర్లు ఉపాధి కోసం వచ్చిన వ్యక్తులు స్థానిక బాషతో పాటు- కల్చర్ నేర్చుకుంటే సరిపోతుందని దీనికోసం ఇలా పోస్టర్లు వేసి మరీ రచ్చ చేయటం సరికాదని అంటున్నారు. మరో వ్యక్తి మాట్లాడుతూ అందరూ సొంత కార్లలో ప్రయాణం వల్ల ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయని, బెంగళూరులో ప్రజలు విచక్ష కోల్పోయి ప్రవర్తిస్తు న్నారన్నారు. జంతువులు కూడా మనుషుల కంటే మంచిగా కలిసి జీవిస్తున్నాయని రాసుకొచ్చారు. మరొకరు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలతో బెంగళూరు ప్రస్తుతం వివాదాలకు అడ్డాగా మారిందటూ పోస్ట్ చేశారు. మరొకరు బెంగళూరు ప్రత్యేక దేశంగా కొందరు ఫీలవుతున్నారని.. ఇతర ప్రాంతాల ప్రజలపై ఇలా విషం కక్కటం సరికాదంటూ పోస్ట్ పెట్టారు. బెంగళూరులో ఆటో డ్రైవర్లు మీటర్లు లేకుండా నడపటం అక్రమం కాదా అంటూ మరొకరు ప్రశ్నించారు. మొత్తంగా ప్రాంతీయవాదం వివిధ రకాల్లో పొంచివుంది. దీనిని గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది.

# కర్ఫ్యూను కూడా లెక్కచేయకుండా ఆందోళనలు

ఖాట్మండ్,నేపాల్ లో రాజకీయ సంక్షోభం, యువత హింసాత్మక ఆందోళనల నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలి ,నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ తమ పదవులకు రాజీనామా చేశారు. జనరల్ జెడ్ యువత నిరసనలు హింసాత్మకంగా మారడంతో దేశం అట్టుడికి పోతోంది. దీంతో ప్రధాని, నేపాల్ అధ్యక్షుడు రాజీనామా చేయక తప్పలేదు. నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ తో సహా పలువురు అగ్రశ్రేణి రాజకీయనాయకుల నివాసాలపై నిరసనకారులు దాడి చేయడంతో పాటు-, పార్లమెంటును ధ్వంసం చేయడంతో ప్రధాని ఓలి రాజీనామా చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. సోషల్ మీడియాపై నిషేధం, ప్రభుత్వం పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో ప్రజల ఆగ్రహానికి విద్యార్థుల నిరసనలు అద్దం పడుతున్నాయి. భద్రతా దళాలు, పోలీసులను మోహరించినా, కర్ఫ్యూ విధించినా, ప్రజాగ్రహం ముందు పనిచేయలేదు. ప్రజలు కీలకప్రాంతాలలో గుమికూడి నిరసనలు తెలిపారు. సోషల్ మీడియాలపై నిషేధాన్ని ఎత్తివేసినట్లు- ప్రకటించినా అల్లర్లు ఆగలేదు. సోమవారం నిరసనకారులపై పోలీసు కాల్పుల్లో 19 మంది చనిపోవడంతో ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, వేలాది మందిగా ఆయన కార్యాలయంలోకి దూసుకు వచ్చిన కొద్ది సేపటికి ఓలి రాజీనామా చేసినట్లు- అధికారులు ప్రకటించారు. నేపాల్ లో అసాధారణ పరిస్థితులు నెలకొన్ననేపథ్యంలో తాను రాజీనామా చేస్తున్నట్లు- అధ్యక్షుడికి పంపిన లేఖలో ఓలి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధమైన,రాజకీయ పరిష్కారం సాధించేలా మార్గం సుగమం చేసేందుకే తాను పదవినుంచి తప్పుకుంటు-న్నట్లు- ఆయన తెలిపారు.భద్రతా పరిస్థితుల దృష్ట్యా ఖాఠ్మండూ లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అన్ని విమానసేవలను నిలిపివేశారు. ఓలి రాజీనామాకు కొన్నిగంటలముందు నిరసనకారులు బాల్కోట్ లోని ఓ నాయకుడి ప్రైవేటు- ఇంటికి నిప్పు పెట్టారు. మాజీ ప్రధాని పుష్పకుమార్ దహల్, కమ్యునికేషన్ శాఖ మంత్రి పృధ్వీ సుబ్బ గురుంగ్, మాజీ హోం మంత్రి రమేష్ లేఖక్ తో సహా పలువురి ఇళ్లపైన కూడా దాడి చేశారు. ఖట్మండులోని కలంకి, కాలిమతి, తహచల్, బనేశ్వర్ , లలిత్పూర్ జిల్లాలోని చ్యసల్, చాపగౌ, థెగో వంటి ప్రాంతాల లోనూ భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఖట్మండు లోని బుదానీలకంఠ లో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్ బా ఇంటిపైనా దాడిచేసి, ధ్వంసం చేశారు. కొంత కాలంగా ప్రభుత్వంలో అవినీతికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న జనరల్ జెడ్ గ్రూప్ ఈ మధ్య సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో తన దాడిని పెంచింది. దీంతో ఆగ్రహించిన ప్రభుత్వ పెద్దలు వాటిని నిషేధించడంతో ప్రజాగ్రహం వెల్లువెత్తింది. ప్రధాని రాజీనామా చేసిన నేపథ్యంలో నిరసనలు విరమించి చర్చలకు రావాలని, నేపాల్ సైన్యం, ఇతర భద్రతా ఏజెన్సీల చీఫ్ లు విజ్ఞప్తి చేశారు. ప్రధాని ఓలి, నేపాల్ అధ్యక్షుడు కూడా రాజీనామా చేయడంతో ఆందోళన కారులు ఆస్తులు, ప్రాణ నష్టం కలిగించవద్దని, తమ నిరనలు విరమించి, కాస్త సంయమనం పాటించాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించు కుందామని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనలపై నేపాల్ ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్దేల్, నేపాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏక్ నారాయణ్ ఆర్యల్, హోం కార్యదర్శి గోకర్ణ దవాడి, సాయుధ పోలీసు దళం చీఫ్ రాజి ఆర్యల్, ఇన్ స్పెక్టర్ జనరల్ చంద్ర కుబేర్ ఖాపుంగ్, జాతీయ భద్రతా విభాగం చీఫ్ హుత్రాజ్ థాపా ఉన్నారు.

# గచ్చిబౌలిలో 600 గజాల కబ్జా స్థలం స్వాధీనం

హైదరాబాద్,హైడ్రా ఏర్పాటైన నుంచి హైదరాబాద్ లో ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తోంది. కబ్జాకు గురైన కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి రక్షిస్తోంది. గచ్చిబౌలిలో రూ.11 కోట్ల విలువైన 600 గజాల స్థలాన్ని కబ్జాదారుల నుంచి సెప్టెంబర్ 9న కాపాడినట్లు- హైడ్రా ప్రకటించింది. తెలంగాణ సెక్రటేరియట్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ-కి చెందిన 24 ఎకరాల లే అవుట్‌లో పార్కుల కోసం కేటాయించిన స్థలాన్ని అక్రమంగా అమ్మారని హైడ్రాకు ఫిర్యాదు వచ్చింది. ఫిర్యాదుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా ఆక్రమణలను తొలగించి పార్కు స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు- చేసింది. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు- చేసి పార్కు స్థలాలుగా గుర్తించింది. అక్రమంగా అమ్మకాలు, కొనుగోళ్లు జరిపిన వారిపై విచారణ మొదలు పెట్టింది. ఎవరు అమ్మారు, ఎవరు కొనుగోలు చేశారనే దానిపై దానిపై దర్యాప్తు చేస్తోంది. ఇంకా ఎన్ని స్థలాలు అక్రమంగా అమ్మినారో గుర్తించి కేసులు నమోదు చేయనుంది హైడ్రా. ఇటీ-వలే ఆగస్టు 25న జూబ్లీహిల్స్ లో వంద కోట్ల విలువ చేసే భూమిని హైడ్రా కాపాడింది. జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ-కి ప్రజావసరాల కోసం ఉద్దేశించిన భూమి 20 ఏళ్లుగా కబ్జాకు గురైందని ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపిన హైడ్రా అక్రమ నిర్మాణాలను తొలగించింది. మొత్తం వంద కోట్ల రూపాయల విలువైన 2 వేల గజాల స్థలాన్ని కాపాడారు హైడ్రా అధికారులు.

# నేపాల్ ఆందోళనలతో ఖైదీల పరార్

ఖాట్మండ్,నేపాల్ లో జెన్–జెడ్ ఉద్యమకారులు చేపట్టిన ఆందోళనలను ఆసరాగా తీసుకొని జైళ్ల నుంచి ఖైదీలు పరారవుతున్న క్రమంలో రామెచాప్ జైలు నుంచి పారిపోతున్న కొందరు ఖైదీలపై ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయి. దీంతో దేశంలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం జైలు గేటు–తాళాలను విరగ్గొట్టి ఖైదీలు పారిపోయేందుకు ప్రయత్నించారని చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శ్యామ్‌కృష్ణ థామా పేర్కొన్నారు. వారిని అడ్డగించేందుకు ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయని అన్నారు. ఈ కాల్పుల్లో డజను మందికి పైగా ఖైదీలు గాయపడ్డారని వెల్లడించారు. వారికి వైద్యచికిత్స అందిస్తున్నట్లు– వివరించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందన్నారు. అయితే, కాఠ్‌మాండూ, పోఖరా, లలిత్‌పుర్‌లోని జైళ్ల నుంచి ఇప్పటికే వందలాది మంది ఖైదీలు తప్పించుకున్నట్లు– స్థానిక మీడియా పేర్కొంది. మొత్తం 7,000 మంది ఖైదీలు పరారైనట్లు– తెలుస్తోంది. ఇక, జైలు నుంచి పారిపోయి వస్తున్న నేపాలీ ఖైదీలను భారత సాయుధ పోలీసుదళం సశస్త్ర సీమా బల్ పట్టుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్థనగర్ సమీపంలో 22 మంది నేపాలీ ఖైదీలను అడ్డుకున్నట్లు– ఎస్ఎస్‌బీ అధికారులు తెలిపారు. నేపాల్‌లో ఆందోళనల నేపథ్యంలో సరిహద్దుల్లో ఎస్ఎస్‌బీనే భద్రతను పర్యవేక్షిస్తుంది. దేశంలో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు–కు సన్నాహాలు జరుగుతున్నాయని కాఠ్‌మాండూ మేయర్ బాలెన్ షా విజ్ఞప్తి చేశారు. గురువారం నిరసనకారులను ఉద్దేశిస్తూ ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. సామాజిక మాధ్యమాలపై నిషేధంతో ప్రారంభమైన జెన్–జెడ్ ఉద్యమం.. అవినీతి వ్యతిరేక ఉద్యమంగా మారి హింసాత్మక ఘటనలకు దారితీసింది. కాఠ్‌మాండూతో సహా పలు నగరాల్లో పెద్దఎత్తున ఘర్షణలు జరగడంతో ఆర్మీ కర్ఫ్యూ విధించింది. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 25 మంది ప్రాణాలు కోల్పోగా.. 600 మందికి పైగా గాయపడ్డారు.

# భారీ వర్షంతో నీట మునిగిన పట్టణం

మెదక్,మెదక్ పట్టణంలో ఉదయం వర్షం దంచికొట్టింది. పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మరోమారు ఉదయం వాన దంచి కొట్టడంతో వాగులు ఉధృతంగా ప్రవహించాయి.ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన భారీ వర్షాలు మెదక్ జిల్లాకు అపార నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. చెరువులకు గండ్లు పడడంతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వరద ఉధృతికి ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. అనేక రూట్లలో రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తమయింది. వందలాది విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి, ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయి. సబ్ స్టేషన్లు డ్యామేజీ అయ్యాయి. మైనర్ ఇరిగేషన్ చెరువుల కట్టలకు, కాల్వలకు గండ్లు పడ్డాయి. వందల సంఖ్యలో ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన వర్షాలకు మంజీరా నది, హల్దీ, పుష్పాల, పసుపులేరు, గుండు, నక్క వాగులు ఉధృతంగా ప్రవహించాయి. వరద ప్రభావంతో ఆయా మండలాల్లో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నీటమునిగాయి. మెదక్, సిద్దిపేట, రామాయంపేట, తూప్రాన్ పట్టణాల్లో అనేక కాలనీలు, సంగారెడ్డి జిల్లాలో లోతట్టు– ప్రాంతాలు జలమయమయ్యాయి. సిద్దిపేట జిల్లాలో 99.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కొమురవెల్లి మండలంలో అత్యధికంగా 206.7 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. పట్టణంలోని కోమటిచెరువు మత్తడి దూకింది. శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస నగర్, హైదరాబాద్ రోడ్డు, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎన్సాన్ పల్లి రోడ్డు ప్రాంతాల్లో మత్తడి కాలువ పొంగిపొర్లడంతో వరద ఇండ్లలోకి చేరింది.

# మహిళలకు నాణ్యమైన బతుకమ్మ చీరలు

హైదరాబాద్, మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ, దసరా కానుక ఇవ్వనుంది. ఒక్కో మహిళకు రెండు చీరల చొప్పున ఇవ్వనున్నారు. ఈ కానుకకు సంబంధించి సమాఖ్య సంఘాల మహిళల జాబితాను సెర్ప్, మెప్మా రూపొందించాయి. ముందుగా తొలి విడతకు సంబంధించిన చీరలు ఒకటి రెండ్రోజుల్లో రానున్నాయి. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డుల్లో పేరున్న మహిళలకు బతుకమ్మ చీరలు అందించింది. అయితే కొందరికి అందకున్నా.. చాలా మంది ఈ చీరలు తీసుకున్నారు. అయితే తీసుకున్న వారు సైతం ఈ చీరలు నాసిరకంగా ఉన్నాయని ఉపయోగించలేదు. రైతులయితే వీటిని జొన్న, మొక్కజొన్న వంటి చేన్ల వద్దకు పక్షులు రాకుండా ఉంచడానికి ఉపయోగించారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. వీటిని షోలాపూర్ లో కిలోచొప్పున కొనుగోలు చేశారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. బతుకమ్మ, దసరా కానుకగా మంచి నాణ్యమైన చీరలు మహిళలకు కానుకగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఈ యేడు సంఘాలకుచీరలు ఇచ్చేందుకు సిద్దం చేస్తున్నారు.

## అహంకారమే ఓటమికి కారణం..

వాషింగ్టన్: అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పై మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన అహంకారమే గత ఎన్నికల్లో తమ పార్టీ ఓటమికి కారణమని ఆరోపించారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో ఆయన మళ్లీ పోటీ చేయాలని తీసుకున్న నిర్ణయం అత్యంత బాధ్యతారహితమైనదని వ్యాఖ్యానించారు. తన ఆత్మకథ '107 డేస్'లో ఆమె ఈ విషయాలను రాసుకున్నారు.2024 జులైలో జరిగిన డిబేట్‌లో పేలవమైన ప్రదర్శన తర్వాత బైడెన్ అధ్యక్ష ఎన్నికల రేసు నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా కమలా హారిస్ బరిలోకి దిగారు. అయితే, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ చేతిలో ఓటమి పాల య్యారు.ఈ నేపథ్యంలో అప్పటి పరిస్థితులను కమలా తన ఆత్మకథలో రాసుకున్నా రు. అధికారంలో ఉన్నప్పుడు జో బైడెన్, జిల్ బైడెన్ తీసుకున్న వ్యక్తిగత నిర్ణయాన్ని ఒక మంత్రంలా పాటించామని, అది అవివేకమని చెప్పారు. పార్టీలో తీవ్ర చర్చ జరిగిన తర్వాతే బైడెన్ తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారని, ఆ తర్వాతే తన పేరును ప్రతిపాదించారని హారిస్ తెలిపారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో పార్టీ ఓటమికి బైడెన్ అహంకారం , లెక్కలేనితనమే కారణమని ఆరోపించారు.పోటీ నుంచి తప్పుకోమని బైడెన్‌కు సలహా ఇచ్చే పరిస్థితుల్లో అప్పుడు తాను లేనని కమలా తెలిపారు. ఒకవేళ తాను ఆ సలహా ఇచ్చి ఉంటే అది తన స్వార్థం కోసమే అని, అధికార దాహంతోనే అలా చెప్పానని ఆయన భావించేవారని చెప్పుకొచ్చారు. ఉపాధ్యక్షురాలిగా ఉన్నంత కాలం వైట్ హౌస్‌తో తన సంబంధాలు అంతంతమాత్రంగానే ఉండేవని తెలిపారు. బైడెన్ స్టాఫ్ తనను పూర్తిగా పక్కన పెట్టారని విమర్శించారు. తన ప్రాధాన్యాన్ని తగ్గించే ప్రయత్నం చేశారని కమలా హారిస్ ఆరోపించారు.

# తెలంగాణలో పదేళ్లలో 148 శాతం పెరిగిన వాహనాలు

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో వాహనాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. 2014తో పోల్చితే 2025 నాటికి వాహనాల సంఖ్య ఏకంగా 148 శాతం పెరిగిందని ఆర్టీఏ వర్గాల గణాంకాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో ఇప్పటికి రిజిస్టర్డ్ వాహనాల సంఖ్య 1.77 కోట్లు దాటిందని సమాచారం. వీటికి ఏటా సుమారు 9.3 లక్షల వాహనాలు జతచేరుతున్నాయి. వాహనాల సంఖ్య పెరగడంతో రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరుగుతున్నదని గణాంకాలను గమనిస్తే అర్థమవుతున్నది. 2024 సంవత్సరంలో 25,986 ప్రమాదాలు చోటు చేసుకోగా.. అందులో సుమారు 7,949 మరణాలు చోటు చేసుకున్నాయి. 23వేల మందికిపైగా గాయపడ్డారు. జాతీయ లెక్కలను బట్టి రోడ్డు ప్రమాదాల్లో 8వ స్థానంలో, మరణాల సంఖ్యలో పదో స్థానంలో తెలంగాణ నిలిచింది. 2025 జూలై నాటి వరకూ లెక్కలను గమనిస్తే మరణాల సంఖ్య మునుపటి ఏడాదికంటే గణనీయంగా తగ్గిందని అధికారవర్గాలు చెబుతున్నాయి. ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనివ్వడం మొదలైందనేందుకు ఇదొక సంకేతంగా భావిస్తున్నారు.సుప్రీంకోర్టు మాజీ జడ్జి, రోడ్డు భద్రతపై సుప్రీంకోర్టు కమిటీ చైర్మన్ జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే అధ్యక్షతన బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రధానంగా రోడ్డు ప్రమాదాల డాటా, తీసుకుంటున్న చర్యలు, ప్రజలను చైతన్య పర్చే కార్యక్రమాలు, రోడ్డు భద్రతపై సమయానుకూలంగా అనుసరించాల్సిన వ్యూహాలపై కేంద్రీకరించారు.

తెలంగాణను రోడ్డు ప్రమాదాల రహిత రాష్ట్రంగా క్రమంగా మార్చాలనేది ప్రభుత్వ ఆలోచన అని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు తెలిపారు. ఈ క్రమంలో రోడ్డు భద్రత, కఠినమైన నిబంధనలు, బాధ్యతాయుత డ్రైవింగ్ సంస్కృతి పెరిగేలా చర్యలు తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరిస్తున్నట్టు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో అన్ని విభాగాల సమన్వయంతో రోడ్డు భద్రతను ప్రాధాన్య అంశంగా తీసుకున్నామని వివరించారు.

కీలక చర్యలు

–పిల్లల్లో ట్రాఫిక్ అవగాహన కల్పించే పార్కులు : 2025 జనవరిలో తొలి పార్క్‌ను ప్రారంభించారు. 2026 నాటికి ప్రతి జిల్లాలో ఒక పార్క్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నది.

–రోడ్డు భద్రతపై పాఠ్యాంశం : ఏఐ ఆధారిత లర్నింగ్ మాడ్యూల్స్ అభివృద్ధి దశలో ఉన్నాయి. రోడ్ సేఫ్టీ క్లబ్స్ ఏర్పాటు చేయడంలో పాఠశాలలకు ప్రోత్సాహం.

–రోడ్ సేఫ్టీ క్లబ్స్ : రాష్ట్రంలోని స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలలో ఇప్పటికే 57 క్లబ్‌లు యాక్టివ్‌గా ఉన్నాయి.



–అవగాహన కార్యక్రమాలు : కొత్త వాహనదారులకు, లైసెన్స్ హోల్డర్లకు రోడ్డు భద్రతా సందేశాలతో కూడిన కరపత్రాల అందజేత.

–నగదు రహిత చికిత్స పథకం : రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో చికిత్సకు 1.5 లక్షల కవరేజీ కల్పిస్తారు.

–ఎలక్ట్రానిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ : అతివేగంతో వాహనాలను నడిపేవారిని, రాంగ్‌వేలో డ్రైవ్ చేసేవారిని, ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపేవారిని పట్టుకునేందుకు ఏఎన్‌పీఆర్ కెమెరాలు, ఏఐ ఆధారిత వ్యవస్థల ఏర్పాటు.

–రోడ్డు భద్రత నిధి : అవగాహన, ఎన్‌ఫోర్స్‌మెంట్, మెడికల్ క్యాంపులు, శిక్షణ నిమిత్తం వాహనాలపై కొత్త సెస్ విధింపు.

ఇతర చర్యలు

రహదారులపై బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, వాటిని నిర్దిష్ట కాలపరిమితిలో సరిచేసేందుకు ఎన్‌హెచ్‌ఏఐకి షేర్ చేస్తున్నామని డీజీపీ డాక్టర్ జితేందర్ తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి డ్రైవ్ చేసేవారిని గుర్తించేందుకు ఔటర్ రింగ్ రోడ్డుపై ఆరు నెలల్లోపు ఏఐ ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్టు హెచ్‌ఎండీఏ ప్రకటించింది.తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను జస్టిస్ సప్రే హర్షించారు. అయితే.. వేగవంతమైన, గణనీయమైన ఫలితాల కోసం మరింత శ్రమించాలని కోరారు.

ఆయన చేసిన సూచనలు

- జిల్లా స్థాయి భద్రతా కమిటీల సమావేశాలను ప్రతి నెలా ఏర్పాటు చేయాలి.
- రోడ్లపై గుంతలు, బ్లాక్‌స్పాట్స్‌ను వెంటనే సరిచేయాలి.
- రాష్ట్రంలోని మూడు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, బీమా కలిగి ఉన్నారో లేదో తనిఖీ చేయాలి.
- లైసెన్స్ లేదా బీమా కాలపరిమితి ముగిసే ముందు వాహన యజమానులకు ఆటోమెటిక్ సందేశాలు పంపే ఏర్పాటు చేయాలి.
- అన్ని విభాగాలు కలిసికట్టుగా ఈ కృషిలో భాగస్వాములై రోడ్డు భద్రతలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణను ఆదర్శంగా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు.

# తెలంగాణలో మిషన్ భగీరథ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల గోస



హైదరాబాద్,ఉద్యోగులను ఇబ్బందులు పెట్టం.. క్రమం తప్పకుండా ప్రతి నెలా వేతనాలు ఇస్తున్నాం' అని చెబుతున్న ప్రభుత్వం.. చేతల్లో అందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పంచాయత్ రాజ్ శాఖ ఆధీనంలోని మిషన్ భగీరథలో పనిచేస్తున్న 18వేల మంది ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు చెల్లించడం లేదు. చాలీచాలనీ జీతాలతో పనిచేస్తున్న తమను అష్టకష్టాలు పెడుతున్నారని ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు వాపోతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా ఇంతగా ఇబ్బందులు పడలేదని అంటున్నారు. జీతాలు చెల్లించని సమయంలో ధర్నాలు చేస్తే వెంటనే స్పందించి మంజూరు చేసేవారని ఉద్యోగులు గుర్తుచేస్తున్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిందని సంబురపడడం తప్ప ఆచరణలో సొల్లు కబుర్లతో, మాయ మాటలతో కాలం వెళ్లబుచ్చుతున్నారని మిషన్ భగీరథ ఉద్యోగులు మండిపడుతున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కష్టాలు

- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మిషన్ భగీరథలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కష్టాలు మొదలయ్యాయని అంటున్నారు.
- ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్న ఉద్యోగులకు గరిష్ఠంగా 12 నెలలు మొదలు కనిష్ఠంగా రెండు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని చెబుతున్నారు.
- జీతాలను పంచాయతీ రాజ్ శాఖ నేరుగా చెల్లించకుండా ఇందుకోసం ప్రైవేటు ఏజెన్సీలను ఎంపిక చేసింది.
- ఈ ఏజెన్సీల పరిధిలో సుమారు 18వేల మంది వివిధ హోదాల్లో విధులు నిర్వర్తిస్తూ రాష్ట్ర ప్రజలకు తాగునీరు అందిస్తున్నారు.
- ఒక ఉద్యోగికి ఆరేడు నెలలు జీతాలు చెల్లించకపోతే పరిస్థితి ఏమిటనేది పంచాయత్ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆలోచించకపోవడం అన్యాయమని ఉద్యోగులు వాపోతున్నారు.
- పేద ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూస్తున్న ఆమె 18వేల మంది జీతాల చెల్లింపులపై పర్యవేక్షణ

లేకపోవడం విచారకరమని అంటున్నారు.

–బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కనీసం మూడు నెలల వరకు పెండింగ్ లో ఉండేదని, అంతకు మించి ఉండేది కాదని ఉద్యోగులు పేర్కొంటున్నారు.

– నిధులు విడుదల చేసే సమయంలో మూడు నెలలకు అదనంగా పది రోజులు ఉంటే ఆ కాలాన్ని కూడా లెక్కించి జీతాలు ఇచ్చేవారని గుర్తు చేసుకుంటున్నారు.

–పాత ప్రభుత్వం కన్నా ఘోరంగా కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న ఉద్యోగుల పట్ల కాఠిన్యంగా వ్యవహరిస్తున్నదని, గ్రామీణ ప్రజలు కూడా గమనిస్తున్నారని వారు అంటున్నారు.

మంత్రి వైఖరి ఎలా ఉంది?

మంత్రి సీతక్కను సచివాలయంలో కలిసి వినతి పత్రం అందిస్తే, సంబంధిత అధికారికి ఫోన్ చేసి మంజూరు చేయాలని ఆదేశాలు ఇస్తారు కానీ ఏనాడు ఆ ఆదేశాలు అమలైన దాఖలాలు లేవని అంటున్నారు. నిధులు లేకుండా తాము ఏమి చేస్తామని అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఎన్నిమార్లు వినతి పత్రాలు ఇచ్చినా ప్రయోజనం లేకపోవడంతో ఇకనుంచి ఇవ్వడం దండగ అనే నిర్ణయానికి వచ్చినట్లు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదనతో తెలిపారు.

జీతం అడిగితే ఇంటికి పొమ్మంటున్నారు

ఆరేడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు, ఎలా బ్రతకాలి, కిరాయిలు, ఇంటి ఖర్చులు ఎలా వెళ్లదీయాలి అని ఉద్యోగులు ఏజెన్సీ ప్రతినిధుల వద్దకు వెళ్లి అడిగితే కసురుకుంటున్నారని పలువురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు రాలేదు, ప్రభుత్వానికి బిల్లులు పంపించామనే మాట చెప్పి పంపిస్తున్నారని అంటున్నారు. గట్టిగా నిలదీస్తే, ప్రభుత్వం మంజూరు చేస్తే మీకు ఇస్తాం, మా జేబుల్లో నుంచి పెట్టుకోవాలా అని గద్దిస్తున్నారని చెబున్నారు. ఇష్టం ఉంటే పనిచేయండి లేదంటే పని మానుకుని ఇంటికి వెళ్లిపోవాలని ఏజెన్సీల బాధ్యులు బెదిరింపులకు పాల్పడుతున్నారని పలువురు కాంట్రాక్ట్ ఉద్యోగులు తెలిపారు. గత్యంతరం లేని వేల మంది ఇంటి వద్ద నుంచి, బంధువులు, స్నేహితుల వద్ద అప్పులు తీసుకుని బతుకు వెళ్లదీస్తున్నారు. జీతాలు వచ్చిన తరువాత చెల్లించవచ్చనే గంపెడాశతో అప్పుల మీద అప్పులు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో సంక్రాంతి వరకు మరికొన్ని ప్రాంతాల్లో ఉగాది వరకు చెల్లింపులు చేశారు.

ప్రతినెలా ఒక్కో ఉద్యోగి నుంచి ఈఎస్ఐ, పీఎఫ్ పేరుతో రూ.2వేలు కాంట్రిబ్యూషన్ కింద ఏజెన్సీలు ముక్కు పిండి జీతాల నుంచి వసూలు చేస్తున్నాయి. కొన్ని ఏజెన్సీలు అప్పుడో ఇప్పుడో కడుతుండగా, మెజారిటీ ఏజెన్సీలు జేబులో వేసుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై మిషన్ భగీరథ ఉన్నతాధికారులు తనిఖీలు చేయకుండానే బిల్లులు పంపిన వెంటనే నిధులు మంజూరు చేసి బాధ్యతల నుంచి తప్పుకుంటున్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ క్రమం తప్పకుండా చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నా పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణ కార్మిక శాఖ అధికారులు, ప్రావిడెంట్ ఫండ్ అధికారులు కూడా ఏజెన్సీల కార్యాలయాలు, మిషన్ భగీరథ కార్యాలయంలో తనిఖీలు చేయడం లేదని తెలుస్తున్నది. సక్రమంగా చెల్లించకుండా ఎగవేతకు పాల్పడుతున్న ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టకుండా కొనసాగించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఏజెన్సీల వారీగా పెండింగ్ జీతాలు

ఎస్కే ఎలక్ట్రికల్స్ : 12 నెలలు

ఎల్ అండ్ టీ : 7 నెలలు

ఎవరెస్టు : 6 నెలలు

రాఘవ : 4 నెలలు

గోదావరి : 3 నెలలు

గజ : 2 నెలలు

ఇందులో రాఘవ ఏజెన్సీ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందినదని సమాచారం. ప్లాంట్ మెయింటెనెన్స్ కాంట్రాక్టును రాఘవ దక్కించుకున్నది. ఆఖరికి మంత్రికి చెందిన ఏజెన్సీ కూడా సక్రమంగా జీతాలు చెల్లించకపోవడం దారుణమంటున్నారు. సూపర్ వైజర్ కు (మండలానికి ఒకరు) రూ.22వేలు, ప్లంబర్ కు (గ్రామానికి ఒకరు) రూ.10,400, ఫిట్టర్ కు రూ15,000, లైన్ మెన్ కు రూ.10,080, ల్యాబ్ అసిస్టెంట్ కు రూ.16,000, మట్టి మనిషి కి రూ.10,200, గార్డెన్ లో పనిచేసే వారికి రూ.10,000 చొప్పున ప్రతినెలా వేతనాలు చెల్లిస్తారు. కొన్ని ప్రాంతాల్లో ల్యాబ్ అసిస్టెంట్ కు రూ.12వేలు, రూ.14వేల చొప్పున కూడా జీతాలు ఇస్తున్నారు.

## నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు

హైదరాబాద్, నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్ ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు

# ఏపీ లిక్కర్ స్కాంలోసిట్ ముమ్మర దర్యాప్తు

అమరావతి,ఏపీ లిక్కర్ స్కాంలోసిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేపట్టారు. సునీల్ రెడ్డికి చెందిన పది కంపెనీల్లో సోదాలు జరుగుతున్నాయి. పది కంపెనీలకు గానూ ఐదు కార్యాలయాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నంల్లోని ఐదు కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్–3 –స్నేహ హౌస్, బంజారాహిల్స్ – రోడ్ నెంబర్ – 2– సాగర్ సొసైటీ–, కాటేదాన్ – రాజేందర్ నగర్, ఖైరతాబాద్ – కమలాపురి కాలనీ – ఫేజ్ వన్‌లో ఉన్న కార్యాలయాల్లో సోదాలు చేస్తున్నారు. వాల్తేర్ రోడ్ – వెస్ట్ వింగ్ – విశాఖపట్నంలో ఉన్న మరో కార్యాలయంలో సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ – విశాఖపట్నంల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు సిట్ అధికారులు (÷ూఒ÷ క్షౌ–। స శ). హైదరాబాద్‌లోని 8 కంపెనీలకు గానూ 4 కార్యాలయాలు, విశాఖపట్నంలోని రెండు కంపెనీల్లో ఒక కార్యాలయం ఏర్పాటు– చేసుకున్నారు సునీల్ రెడ్డి. ఆర్ ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ స్మార్ట్ ఇన్‌ఫ్రా కాన్, గ్రీన్ –టె–క్ ఇంజనీరింగ్ సిస్టమ్స్, శేఖర్ ఫౌండేషన్, గ్రీన్ –టె–ల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ కార్ట్ మీడియా, వయోలేటా ఫర్నిచర్స్, గ్రీన్ స్మార్ట్, జెన్సీస్ పెట్రో కెమికల్స్ అండ్ లాజిస్టిక్స్, గ్రీన్ ఫ్యూయల్స్ గ్లోబల్ ట్రెండింగ్ కంపెనీలు నిర్వహిస్తున్నారు సునీల్ రెడ్డి. ప్రైవేట్ లిమి–టె–డ్, రర, ఫౌండేషన్ హోదాల్లో సునీల్ రెడ్డి కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేస్తుండటంతో కీలక ఆధారాలు లభ్యమయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఎందుకింత ఆందోళనలు...

న్యూఢిల్లీ, ప్రజలకు కోపం వస్తే ఎంతటి దేశాధినేత అయినా తోక ముడవాల్సిందే. అధికారం ఉంది కదా అని ఇష్టానుసారం పాలన సాగిస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. ఇలాంటి గుణపాఠాన్ని భారత్‌కు పొరుగు దేశాలైన శ్రీలంక , బంగ్లాదేశ్ చవిచూశాయి. 2022లో శ్రీలంక, 2024లో బంగ్లాదేశ్‌లో జనంలో ఆగ్రహం, అసహనం ఉడికిపోటవడంతో అప్పటి దేశాధ్యక్షులు గద్దె దిగడమే కాదు ఏకంగా ప్రాణాలు కాపాడుకోవడానికి దేశం విడిచి పారిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పుడు నేపాల్ వంతు వచ్చింది. ప్రస్తుతం నేపాల్ దేశంలో ప్రజాగ్రహం పెల్లుబికుతోంది. గత రెండేళ్లలో ఈ మూడు దేశాలలో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు తీవ్రమయ్యాయి. ఈ ఆందోళనలు కేవలం వీధులను హింసతో నింపడమే కాకుండా.. పాలకుల సింహాసనాలను కూడా కూలదోశాయి. ఆర్థిక సంక్షోభం, అవినీతి, యువతలో నిరాశ వంటి సమస్యలను పాలకులు పట్టించుకోకపోవడం వల్ల దశాబ్దాలుగా అధికారంలో ఉన్న నాయకులు తమ పాలనను కోల్పోవలసి వచ్చింది.

శ్రీలంకలో ఏం జరిగిందంటే

శ్రీలంకలో ఇలాంటి రాజకీయ అస్థిర పరిస్థితులతో భారీ హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుపోవడంతో దేశంలో తీవ్ర ప్రజాందోళనలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా దేశంలో ఏర్పడిన తీవ్ర నిరుద్యోగం, ఆహారం, మందుల కొరత దేశ మధ్య తరగతి ప్రజలను తీవ్ర ఆగ్రహానికి గురి చేసింది. దీంతో వారు ఏకంగా అధ్యక్షుడి ప్యాలెస్‌పైకి దూసుకొచ్చారు. అక్కడి వస్తువులను లూటీ చేశారు. కొలంబోలోని ప్రధాని నివాసానికి కూడా నిప్పంటించారు. ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక అప్పటి అధ్యక్షుడు గొంటబయ రాజపక్స తన భార్యతో మాల్దీవులకు పారిపోయారు.

బంగ్లాదేశ్‌లో..

2024లో ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా విధానాన్ని ప్రవేశపెట్టిన బంగ్లాదేశ్ అధ్యక్షురాలు షేక్ హసీనా చర్యపై యువత, విద్యార్థులు తీవ్రంగా మండిపడ్డారు. హసీనాకు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనను అణచివేసేందుకు ఆమె చేసిన ప్రయత్నాలలో 300 మంది మరణించారు. తర్వాత ఆందోళనకారుల పట్ల ప్రభుత్వ బలగాలు క్రూర విధానాలు అవలంబించడంతో వారు ఈసారి ఏకంగా హసీనా ప్రభుత్వాన్నే లక్ష్యంగా చేసుకున్నారు. వారి నిరసనలకు తలొగ్గి హసీనా ప్రభుత్వం కోటా వ్యవస్థను తగ్గించినప్పటికీ వారి ఆందోళన నెలల పాటు సాగింది. ఈ క్రమంలో అనేక హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. అంతేకాకుండా వేలాది మంది ఆందోళనకారులు హసీనా అధికార గృహంపైకి దండెత్తారు. దీంతో ఆమె ప్రత్యేక విమానంలో భారత్‌కు పారిపోయారు.

ఇప్పుడు నేపాల్ వంతు

సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించారనే కోపంతో నేపాల్‌లో అల్లర్లు జరుగుతున్నాయి.ప్రజలు ఆ దేశ పార్లమెంట్, అధ్యక్షుడు, ప్రధాని ప్రైవేట్ నివాసాలతో పాటు సుప్రీం కోర్టుకు సైతం నిప్పు పెట్టారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫారాలను రద్దు విషయం ఒక్కటే ఈ గొడవలకు కారణం కాదని తెలుస్తోంది. ఎన్నాళ్లుగానో ప్రభుత్వ పనితీరు మీద, నిరుద్యోగం మీద, అవినీతి మీద, అసమర్థత మీద జనంలో పేరుకుపోతున్న కోపం, ఇలా బద్ధలైంది.అందుకే సోషల్ మీడియా ప్లాట్‌ఫారాలను తిరిగి స్టార్ట్ చేసినా జనంలో కోపం తగ్గడం లేదు. నేపాల్‌లో అధ్యక్షుడి ఇంటిని తగులబెట్టారు.ఓ మంత్రిని వీధుల్లో ఉరికిస్తూ కొట్టారు. పార్లమెంటును కూడా తగులబెట్టారు. అధికార పార్టీ ఆఫీసుకు అగ్గిపెట్టారు. ప్రభుత్వ భవనాలు మంటల్లో కాలిపోతున్నాయి.ప్రధాని భార్య మంటల్లో కాలిపోయింది. 73 ఏళ్ల ప్రధాని ఓలి బతుకు జీవుడా అని పారిపోయే పరిస్థితి వచ్చింది.

# ఈ ఫార్ములా..ఓ లొట్టపీసు కేసు

హైదరాబాద్,తనపై పెట్టిన ఫార్ములా–ఈ కేసు ఒక లొట్టపీసు కేసు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోసారి చెప్పారు. ఈ విషయంలో లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం అని, సిఎం రేవంత్‌రెడ్డి లై డిటెక్టర్ పరీక్ష సిద్ధమా అంటూ సవాలు విసిరారు. ఈ పరీక్షతో ఎవరు ఏమిటో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. హైదరాబాద్‌కి ఫార్ములా– ఈ రేసు తీసుకురావడానికి తాను అన్ని ప్రయత్నాలు చేశానని చెప్పారు. ఈ రేసు కోసం ప్రభుత్వం నుండి రూ. 46 కోట్లు– ఇవ్వాలని తానే ఆదేశాలు ఇచ్చానని, ఆ డబ్బులు నేరుగా నిర్దేశిత ఖాతాలోకి చేరాయని తెలిపారు. ఇందులో రూపాయి కూడా ఎక్కడా తారుమారు కాలేదని, ప్రతి రూపాయికి లెక్క ఉందని అన్నారు. అలాంటప్పుడు అవినీతి ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రాసిక్యూషన్ చేసినా, ఛార్జిషీట్లు– వేసినా ఏమీ చేయలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, గ్యారెంటీలపై పోరాడుతామని పునరుద్ఘాటించారు. గతంలో రూ. 50 లక్షల నోట్ల కట్టలతో కెమెరాలకు అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి గురించి కూడా ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. ప్రజల సమస్యల నుండి దృష్టి మళ్లించడానికి ప్రభుత్వం ఫార్ములా–ఈ కేసును ముందుకు తెచ్చిందని ఆరోపించారు. కానీ తాము మాత్రం ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని కెటిఆర్ స్పష్టం చేశారు. ఇకపోతే పాలమూరు ప్రాజెక్టు వెనుకబాటు–కు కాంగ్రెస్, టిడిపి కారణమని గతంలో సిఎం రేవంత్ రెడ్డి అన్నారని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి మీద ఆశతో పాలమూరు ప్రజలు 12 సీట్లు– ఇచ్చారని అన్నారు. జడ్చర్లలో కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ.. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి చేసి ఇచ్చామని, మిగతా 10 శాతం పనులు పూర్తి చేస్తే 12 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ వచ్చి 22 నెలలు గడిచినా పాలమూరుకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు.

# గ్రామాల ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలి




హైదరాబాద్, త్వరలోనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలనుకుంటున్న ప్రభుత్వం గ్రామాలను బలోపేతం చేసేలా సర్పంచ్ వ్యవస్థను పటిష్టం చేయాల్సి ఉంది. గ్రామాలపై అదేపనిగా పెత్తనం చేయకుండా సాగాలి. కులవృత్తులను,గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొదిస్తే తప్ప గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయలేం అని పలువురు ప్రముఖులు చెబుతున్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సి ఉంది. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. పల్లెలో చేపడుతున్న ఏ కార్యక్రమం అయినా, అంతా అధికారుల పర్యవేక్షణలోనే సాగుతోంది. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుకోవాలన్న సర్కార్ నిర్ణయంతో గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలకాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించాలని ఎప్పటినుంచో కోరుతున్నారు. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. ఇకపోతే గ్రామాల్లో సర్పంచ్‌ల బాధ్యత నామమాత్రంగా ఉంటోంది. వారికి బాధ్యత అప్పగిస్తే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్ధంగా శిక్షించేలా చట్టం రూపొందించిన ప్రభుత్వం నిధుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాల్లో పన్నులు ఇతరత్రా రూపంలో వస్తున్న ఆదాయం సరిపోవడం లేదు. గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగితే తప్ప నిధులు సమకూరవు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించు కోవచ్చని నిపుణులు అంటున్నారు. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థికభారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. ఈక్రమంలో అధికారులు పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవాలని కోరుతున్నారు. ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించ వచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని గతంలోనే సర్పంచులు సైతం అంగీకరించారు. పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామ పంచాయతీల్లో ఇదివరకే డంపింగ్ యార్డుల నిర్మాణ పనులను ఉపాధి కూలీలతో చేపడుతున్నారు. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు. ఇంతకాలం వంద రోజుల పనులు చేపట్టని కూలీలకు ఏవిధంగా పని చూపించాలనే ఆలోచిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం వూరటనిస్తోంది. కూలీలకు ప్లలెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించవచ్చు. అలాగే చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనులతో ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

# భారత్‌లో "అలాంటి తిరుగుబాట్ల"కు అవకాశం ఎంత ?

న్యూఢిల్లీ,భారతదేశం ఇరుగు, పొరుగు దేశాల్లో జరుగుతున్న పరిణామాల తర్వాత చాలా మంది భారత్ లోనూ అలాంటి తిరుగుబాటు వస్తుందని, రాదని కూడా విశ్లేషణలు ప్రారంభించారు. అయితే ఆయా దేశాల్లోని పరిస్థితులను విశ్లేషించినప్పుడు అక్కడ ప్రజల్లో అసహనం పెరిగిపోవడానికి ప్రభుత్వాలు కారణం అయ్యాయి. వారి రోజువారీ జీవితాలను ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకోవడం, నిర్లక్ష్యం, అవినీతి సహా అన్నీ కలిసి ప్రజల్ని ఇక చావో..రేవో తేల్చుకోవాల్సిందే అన్న ట్లుగా మార్చడంతో తిరుగుబాటు చేశారు. పాలకుల్ని తరిమికొట్టారు. కానీ అలాంటి పరిస్థితులు ఇండియాలో ఒక్క శాతం కూడా లేవు.

నేపాల్, బంగ్లా, లంకల్లో ప్రజలకు కనీస సదుపాయాలు మృగ్యం ప్రజా తిరుగుబాటు జరిగి ప్రధానులు సైతం పారిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడిన. మూడు భారత పొరుగు దేశాల్లో పాలకుల చేతకాని తనం చాలా ఎక్కువగా ఉంది. శ్రీలంకనే తీసుకుంటే.. అక్కడి ప్రజలు తిరుగుబాటు చేసే సమయానికి ఆ దేశంలో ప్రజలకు కరెంట్ లేదు. పెట్రోల్ లేదు. ధరలు ఆకాశానికి అంటాయి. ఇంత జరుగుతున్నా ఏమీ చేయని ప్రభుత్వాన్ని, అప్పటికీ విలాసాలలో ఉంటున్న పాలనకుల్ని చూసి ఎవరు మాత్రం సైలెంటుగా ఉండగలరు?. నేపాల్‌లోనూ అదే పరిస్థితి. అక్కడి యువతకు ఉద్యోగావకాశాలు దాదాపుగా లేవు. అవినీతి పెరిగిపోయింది. బంగ్లాలో పరిస్థితి మెరుగ్గా ఉన్నా.. షేక్ హసీనా నియంతృత్వ ధోరణి.. అణిచివేత కారణంగా ప్రజలు తిరగబడ్డారు. ఆ మూడు దేశాల పరిస్థితులతో కంపేర్ చేస్తే.. భారత్ లో అత్యున్నత జీవన ప్రమాణాలు ప్రజలకు ఉన్నాయి.

అవకాశాల వేటలో తీరిక లేని భారత యువత

ప్రస్తుతం భారత యువతకు తీరిక లేదు. వారి కళ్ల ఎదుటగా ఎన్నో అవకాశాలు ఉన్నాయి. కెరీర్ లో పరుగులు పెడుతున్నారు. ఐటీ రంగం నుంచి వ్యవసాయ రంగం వరకూ అన్ని చోట్ల పని చేసుకుంటే.. కావాల్సినంత ఉపాధి దొరుకుతుంది. వారికి తిరుగుబాటు చేయాల్సిన అవసరం లేదు. అవినీతి విషయంలోనూ రాజకీయ నేతలు చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. అత్యాశకుపోయేవారు కొంత మంది ఉన్నా.. వారికి ఎప్పటికప్పుడు షాకులు ఇస్తున్నారు. అవినీతి పై ,



అవినీతి నేతలపై చర్యలు తీసుకునే విషయంలో ప్రజలకు కాస్త అసంతృప్తి ఉన్నా.. అటూ ఇటూగా చర్యలు తీసుకుంటారన్న నమ్మకంతోనే ఇంకా ప్రజలు ఉన్నారు. అది ఒక్కటే తిరుగుబాటుకు కారణమయ్యే అవకాశం లేదు.

ప్రజా సంక్షేమంలో ప్రభుత్వాల చురుకుదనం

ఇక్కడ ప్రభుత్వాలు తమ బాధ్యతలను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయడం లేదు. ఓటు బ్యాంక్ ను కాపాడుకోవడానికి.. మళ్లీ ఎన్నికల్లో మరింత మందిని తమ వైపు తిప్పుకోవడానికి.. ఆయా వర్గాలకు వ్యక్తిగతంగా లబ్ది చేకూర్చే పథకాలతో ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయి. అటు కేంద్రం%ొ% ఇటు రాష్ట్రం ఇలాంటి పథకాలు అమలు చేస్తున్నాయి. తేడా వస్తే మొత్త ఆగిపోతాయి. అందుకే ప్రభుత్వం మీద ఆధారపడుతున్న వారెవరూ.. అసంతృప్తి వ్యక్తం చేయరు. మిగతా వర్గం.. ఉద్యోగ, వ్యాపార అవకాశాలను అందుకోవడంలో చాలా బిజీగా ఉంటుంది. కారణం లేకుండా ప్రభుత్వపై తిరుగుబాటు చేసేంత తీరిక ఇప్పుడు భారత యువతకు లేదు. అందుకే భారత్ లో ఆ మూడు దేశాల్లో ఉన్న పరిస్థితులు వచ్చు అవకాశాలు అణుమాత్రంగా లేవు.అదే సమయంలో ఆ మూడుదేశాల్లోని రాజ్యంగాల కన్నా%ొ% భారత రాజ్యాంగం అత్యున్నతమైనది. దేశానికి రక్షణగా నిలిచే వ్యవస్థలు పకడ్బందీగా పని చేస్తున్నాయి. లోపాలున్నా%ొ% వ్యవస్థలలో కొంత మంది దారి తప్పినా.. ప్రస్తుతానికి భారత్ లో అరాచక విప్లవం వచ్చే అవకాశం మాత్రం లేదు.

# వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం



హైదరాబాద్, ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ. 10 కోట్లు–, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ. 5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు– పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్బీ ,విద్యుత్ తదతర శాఖల ఉన్నతాధికారులు పాల్గోన్నారు.

# ట్రంప్ నాటిన విషబీజాల ఫలితం .. రాజకీయ హత్యలు కూడా !

వాషింగ్టన్:అమెరికాలో ట్రంప్ సన్నిహితుడు, ఆయన భావజాలాన్ని దేశం మొత్తం వ్యాపించేందుకు పర్యటిస్తున్న చార్లీ కిర్క్ ను ఓ దుండగుడు కాల్చి చంపాడు. యూటా వ్యాలీ యూనివర్సిటీ లో ఈ హత్య జరిగింది కిర్క్ తన "అమెరికన్ కమ్‌బ్యాక్ టూర్"లో భాగంగా యూవర్శిటీ ఈవెంట్‌లో మాట్లాడుతున్నాడు. ఇది 14 నగరాల్లో యూనివర్శిటీల్లో జరుగుతున్న కార్యక్రమం.

కిర్క్ ను ఎందుకు చంపారు ?

విభజన రాజకీయాలు ఎంత ప్రమాదకరమో కిర్క్ హత్య నిరూపిస్తోంది. చార్లీ కిర్క్ యొక్క "అమెరికన్ కమ్‌బ్యాక్ టూర్"కు వ్యతిరేకంగా అమెరికాలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో నిరసనలు జరిగాయి. దీనికి కారణం కిర్క్ ది విభజనాత్మక రాజకీయ భావజాలం. ఇమ్మిగ్రేషన్, జెండర్ గుర్తింపు, జాతి సమస్యలు, సామాజిక న్యాయం వంటి అంశాలపై తీవ్రమైన అభిప్రాయాలతో ఉంటాడు. ఈ అభిప్రాయాలు వివాదాస్పదంగా, ద్వేషపూరితంగా ఉంటాయి. కిర్క్ గతంలో జాత్యాంతర వివాహాలు, ట్రాన్స్‌జెండర్ హక్కులు, బ్లాక్ లైవ్స్ మ్యాటర్ ఉద్యమం గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. ఇవి విద్యార్థులు , కార్యకర్తలలో అతనిపై ద్వేషాన్ని పెంచాయి. యూనివర్శిటీలో కిర్క్ సభకు అనుమతి వద్దని నిరసనలు జరిగినా అనుమతి ఇచ్చారు.

నల్లజాతీయులు డ్రగ్స్ ఎడిక్టులని కిర్క్ ఆరోపణలు

బ్లాక్ లైవ్స్ మ్యాటర్ ఉద్యమానికి కారణం అయినా జార్జ్ ఫ్లాయిడ్ మరణం డ్రగ్ ఓవర్‌డోస్ వల్ల జరిగిందని చెప్పడం వివాదానికి దారితీసింది. వీడియోలు స్పష్టంగా ఉన్నా.. కిర్క్ నల్లజాతి వారిపై ఆయన వ్యతిరేక భావజాలం బయటపడిది. కిర్క్ స్థాపించిన TPUSA యువతలో కన్సర్వేటివ్ భావజాలాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో పనిచేస్తుంది. ఈ సంస్థ ద్వేషం, విభజన పెంచే కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ట్రంప్ కిర్క్ ను బాగా ప్రోత్సహించారు. సమాజంలో విభజన వస్తేనే.. రాజకీయంగా మేలు జరుగుతుందన్న భావనతో కిర్క్ ను ట్రంప్ ప్రోత్సహించారు.



రాంగ్ ట్రాక్ లోకి వెళ్లిన "ప్రూవ్ మీ రాంగ్"

విశ్వవిద్యాలయ క్యాంపస్‌లలో "ప్రూవ్ మీ రాంగ్" పేరుతో కిర్క్ చర్చలు నిర్వహించారు. ఈ చర్చలు తరచూ తీవ్రమైన వాగ్వాదాలకు దారితీశాయి, ఇవి నిరసనలుగా మారాయి. అతను ఎక్కడికి వెళ్లినా.. "నో హేట్! నో ఫియర్! కిర్క్ ఇక్కడు రావొద్దు " అనే బ్యానర్లు పెట్టేవారు. యూటా వ్యాలీ యూనివర్సిటీ విద్యార్థులు కిర్క్ రాకను నిషేధించాలని ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా డిమాండ్ చేశారు, అతని రాక విశ్వవిద్యాలయంలో విభజన అభిప్రాయాలను సృష్టిస్తుందని పేర్కొన్నారు. అయినా అనుమతి వచ్చింది. ఆయన హత్యకు గురైన సమయంలో కూడా ప్రూవ్ మీ రాంగ్ అనే అంశంపై వాదానికి దిగారు.ట్రంప్ పూర్తిగా విషబీజాల మీద రాజకీయం చేస్తున్నారు. ఫలితంగా ఆయనపైనే ఓ సారి హత్యాయత్నం జరిగింది. బయటపడ్డారు. కిర్క్ బయటపడలేకపోయారు. రాజకీయ హత్యలు చేయాలన్నంత ద్వేషం ఇతరులపై పెంచడం వల్లనే ఇలాంటి పరిణామాలు వస్తున్నాయి. ఇది అమెరికాను మరింత క్లిష్టపరిస్థితుల్లోకి నెట్టనుంది.

# గొర్రెల స్కామ్‌లో బాధితులకు ఇడి నోటీసులు

హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన గొర్రెల స్కామ్ కేసులో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. గొర్రెల స్కామ్ కేసులో బాధితులకు ఇడి నోటీసులు ఇచ్చింది. ఈనెల 15న ఇడి కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ఎపికి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి వారికి దళారి వ్యాపారి మొయినుద్దీన్ డబ్బులు చెల్లించలేదు. రైతులకు చెల్లించాల్సిన డబ్బును బినామీ ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నారనే ఆరోపణలున్నాయి. అధికారులు, బ్రోకర్లు కుమ్మక్కై రైతులకు దక్కాల్సిన నిధులు స్వాహా చేశారని ఇందులో పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులు, మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డి పైనా కూడా కేసులు నమోదయ్యాయి. రూ. 2.1 కోట్ల మేర అక్రమాలు జరిగాయనే కోణంలో అవినీతి నిరోధకశాఖ ప్రారంభించిన దర్యాప్తులోనే దాదాపు రూ. 700 కోట్ల మేర స్కామ్ జరిగిందని ప్రాథమికంగా వెల్లడైంది. ఎసిబి విచారణ ఆధారంగా ఈ కేసులోకి ఇడి రంగ ప్రవేశం




చేసింది. ఈ స్కామ్ లో రూ. 1,000 కోట్లకుపైగా దారి మళ్లి ఉంటాయనే ఇడి అంచనా వేసింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు రూ. 2 కోట్లు ఎగవేసిన బ్రోకర్లు ప్రభుత్వ పథకం నిధులు స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# రాహుల్ గాంధీ సెక్యూరిటీ ప్రొటోకాల్.. సీఆర్పీఎఫ్ కి ఒకటే టెన్షన్



న్యూఢిల్లీ,కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలోని విపక్ష నేత రాహుల్ గాంధీ సెక్యూరిటీపై సీఆర్పీఎఫ్ ఆందోళన వ్యక్తం చేస్తూ ఓ లేఖ రాసింది. జడ్ ప్లస్ కేటగిరీలో ఎస్పీజీ భద్రతలో ఉన్న రాహుల్ గాంధీ "ఎల్లో బుక్" ప్రోటోకాల్ ప్రకారం నడుచుకోవడం లేదని ఆక్షేపించింది. రాహుల్ చర్యల వల్ల ఆయన భద్రత ప్రమాదకరంగా మారిందని సీఆర్పీఎఫ్ రాసిన లేఖలో పేర్కొంది. దేశంలో ఉన్నప్పుడు, విదేశాల్లో పర్యటిస్తున్నప్పుడు కూడా రాహుల్ గాంధీ సెక్యూరిటీ నిబంధనలు పాటించడం లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు రాహుల్ గాంధీకి రాసిన లేఖలో సీఆర్పీఎఫ్ ఆరోపించింది.బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి రాహుల్ భద్రతపై ఇదే విధమైన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అంటున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రాహుల్ భద్రతను పట్టించుకోవడం లేదని పలుమార్లు కాంగ్రెస్ ఆరోపించగా, ప్రతిసారి రాహుల్ సెక్యూరిటీ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని చెబుతూ సీఆర్పీఎఫ్ ఆ ఆరోపణలు ఖండిస్తోంది. 2020 నుంచి ఈ వివాదం మరింత ముదిరింది. గతంలో ఒకసారి రాహుల్ గాంధీ 113 సార్లు సెక్యూరిటీ నిబంధనలు పాటించలేదని వివరిస్తూ సీఆర్పీఎఫ్ లేఖ రాయడం చర్చనీయాంశమైంది.గత కొంతకాలంలో ప్రజల్లో విస్తృతంగా తిరుగుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సెక్యూరిటీ కంచెను దాటుకుని ప్రజలతో మమేకవుతున్నారు. ప్రధానంగా భారత్ జోడో యాత్ర చేసిన నుంచి ఆయన ఎస్పీజీ వలయాన్ని దాటుకుని ప్రజలను కలుసుకుంటున్నారు. ఈ యాత్ర జరిగిన తర్వాత జరిగిన వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో కూడా రాహుల్ నేరుగా ప్రజలతో వన్ టు వన్ మాట్లాడటానికే ప్రాధాన్యమిచ్చారు. అదేవిధంగా ర్యాపిడో రైడర్లతో కలిసి ప్రయాణించడం, లారీ డ్రైవర్ క్యాబిన్ లో కూర్చొని ప్రయాణించడం వంటి చర్యలకు దిగుతున్నారు. దీనివల్ల ఆయనకు భద్రత పరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని సీఆర్పీఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.మరోవైపు సీఆర్పీఎఫ్ కు సమాచారం ఇవ్వకుండా రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలకు వెళుతున్నారని కూడా లేఖలో ఆరోపించింది. ఇటలీ, వియత్నాం, దుబాయ్, ఖతార్, లండన్, మలేషియాల్లో ఆయన పర్యటించిన సమాచారం తమకు తెలియజేయలేదని ఆ లేఖలో సీఆర్పీఎఫ్ వెల్లడించింది. జడ్ ప్లస్ కేటగిరీలో ఉన్న రాహుల్ గాంధీ ఎక్కువ ముప్పు ఉన్న నేతల్లో ఒకరుగా సీఆర్పీఎఫ్ పరిగణిస్తోంది. ఆయనకు వీవీఐపీ హోదాలో అత్యున్నత భద్రత కల్పిస్తున్నారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ కమాండోలతో సహా దాదాపు 55 మంది సాయుధుల రక్షణ రాహుల్ గాంధీకి ఉంది. కానీ, కాంగ్రెస్ అగ్రనేత ఈ సెక్యూరిటీని ఛేదించుకుని వెళ్లిపోతుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. అయితే ఈ లేఖపై కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు స్పందించలేదు.

# ప్రధాని పాఠాలు.. బాగానే వంటబట్టాయే.. !

న్యూఢిల్లీ,ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నుంచి రాజకీయ పాఠాలు నేర్చుకున్నా అని ఇటీవల మంత్రి నారా లోకే ష్ మీడియాకు చెప్పిన విషయం గుర్తుందా?.. ఇప్పటి వరకు ప్రధానిని ఆయన స్వయంగా రెండుసార్లు కలుసుకున్నారు. ఒకసారి ఫ్యామిలీతో వెళ్లి.. ఢిల్లీలో భేటీ అయ్యారు. యువగళం పాదయాత్రకు సంబంధించిన పుస్తకాన్ని బహూకరించారు. అనంతరం.. మరోసారి ఇటీవల నారా లోకేష్ ప్రధానిని కలుసుకు న్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలకు ముందు ఆయన ప్రధానితో భేటీ అయ్యారు.ఈ సందర్భంగానే జాతీయ మీడియా ఆయనను ప్రశ్నించినప్పుడు.. ప్రధాని నుంచి రాజకీయ పాఠాలు నేర్చుకున్నట్టు తెలిపారు. అయితే.. అప్పట్లో ఈ వ్యాఖ్యలు సాధారణమేనని అనుకున్నా.. తాజాగా లోకేష్ వ్యవహార శైలిని గమనిస్తే.. ఆయన నిజంగానే ప్రధాని దగ్గర పాఠాలు నేర్చుకున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తు న్నాయి. ప్రధాని శైలి భిన్నంగా ఉంటుంది. ఏదైనా విపత్తు వచ్చినప్పుడు లేదా.. ప్రజలకు అవసరమైన ప్పుడు. ఇతర కార్యక్రమాలను ఆయన రద్దు చేసుకుంటారు. ఉదాహరణకు పహల్గాం ఉగ్రదాడి సంభవించినప్పుడు.. ప్రధాని హుటాహుటిన విదేశీ పర్యటన రద్దు చేసుకున్నారు. అదేవిధంగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భుజ్‌లో భూకంపం సంభవించినప్పుడు కూడా ఆయన హుటాహుటిన స్పందించారు. బాధితులను ఆదుకునేందుకు ప్రాధాన్యం ఇచ్చారు. ఇలా.. ప్రజాకో ణంలో స్పందించడం ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ విశేషం. ఇక, ప్రత్యర్థులను టార్గెట్ చేసే విషయంలోనూ ఆయన స్పందన డిఫరెంట్‌గా ఉంటుంది. ప్రత్యర్థులు చేసే విమర్శలకు ఆయన వెనువెంటనే స్పందించరు. సమయం సందర్భం చూసుకుని రియాక్ట్



అవుతారు. దీనివల్ల రాజకీయంగా మోడీకి మంచి మార్కులు పడ్డాయి. పడుతున్నాయి కూడా.అచ్చం.. ఇవన్నీ నారా లోకేష్‌కు ఆయన చెప్పారా? లేదా? అనేది పక్కన పెడితే.. కొంత వరకు నారా లోకే ష్ అనుసరిస్తున్న విధానాలు.. ప్రజలకు చేరువ అవుతున్న తీరు వంటివి గమనిస్తే.. ఖచ్చితంగా నారా లోకేష్.. రాజకీయాల్లో కొంత మార్పు కనిపిస్తోంది. వైసీపీ నాయకులు చేసే విమర్శలకు ఆయన షార్ప్‌గా సమాధానం చెప్పడమే కాదు.. సమయం చూసుకుని.. రియాక్ట్ అవుతున్నారు. ఇది రాజకీయంగా లోకేష్‌కు కలిసి వచ్చే పరిణామమని అంటున్నారు పరిశీలకులు. తాజాగా నేపాల్ బాధితులను ఆదుకున్న తీరుతో పాటు.. వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారానికి ఆయన ఇస్తున్న కౌంటర్లు వంటివి రాజకీయంగా ఆయన ఎదుగుదలకు నిదర్శనంగా ఉన్నాయని చెబుతున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com